RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :271 మంగళవారం జనవరి 27, 2026, పేజీలు -20 వెల :5/-

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము**

**ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన**

**ప్రత్యేక ఆకర్శణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు**

**ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్**





**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ -మిగతా2లో

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్



- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్ల ఏర్పాటు -మిగతా2లో

# జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**జూబ్లీహిల్స్‌లో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** నగరంలోని జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ నియోజకవర్గం నుంచి చదువుకున్న యువకుడిని నిలబెట్టి ప్రజలే గెలిపించారని పేర్కొన్నారు. రాజకీయాలు వ్యవస్థలో చాలా ముఖ్యమైనవని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు.నియోజకవర్గంలో -మిగతా2లో

# స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

**ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు**

**ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత**

**గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** స్వాతంత్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు -మిగతా2లో

# నిజామాబాద్ దాడి ఘటన దారుణం

**ఎక్సైజ్ కానిస్టేబుల్‌ను పరామర్శించిన దామోదర**

**దాడికి కారకులను వదిలిపెట్టేది లేదన్న మంత్రి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను, ఆమె కుటుంబ సభ్యులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం పరామర్శించారు. సౌమ్యపై దాడి దుర దృష్టకరమని మంత్రి విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి, 2లో



# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత్ర

**-మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి**

**-బిఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు**

**కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే -మిగతా2లో



# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

**అదేబాటలో కాంగ్రెస్ పాలకులు బిజెపి**

**కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ -2లో

# దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి



**సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి**

**గణతంత్ర వేడుకల్లో నగర పోలీస్ సజ్జన్నార్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను దేశంలోనే కాదు.. అంతర్జాతీయ స్థాయిలో సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి చేస్తోందని సీపీ సజ్జనార్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా పేట్లబురుజులోని కార్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ జెండాను 2

# అమెరికాలో కుప్పకూలిన ప్రైవేట్ జెట్

**వెంటనే సహాయక చర్యలు చేపట్టిన అధికారులు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అమెరికాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. 8 మందితో వెళుతున్న ప్రైవేటు జెట్ ఈశాన్య రాష్ట్రమైన మైనేలోని బాంగోర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కుప్పకూలిపోయింది. ప్రమాదం జరగగానే మంటలు ఎగిసిపడటంతో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఆదివారం సాయంత్రం 7 గంటల 45 నిముషాలకు మైనేలోని బాంగోర్ అంతర్జాతీయ -మిగతా2లో



# ప్రత్యేక ఆకర్శణగా మోడీ తలపాగా

**ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ**

**పరేడ్ వివరాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ కనిపించిన ప్రధాని**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోడీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోడీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ప్రకాశవంతమైన 2



# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

**బిఆర్ఎస్ మాజీ ఎంపి సంతోష్‌కు సిట్ నోటీసులు**




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ -మిగతా2లో

## జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

-మొదటి పేజీ తరువాయి: నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జూబ్లీహిల్స్‌లో పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని, అలాంటి నాయకుడితో కలిసి అభివృద్ధి పనులు చేయించుకోవాలని ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. భవిష్యత్తులో నవీన్ యాదవ్ పెద్ద స్థాయి నాయకుడిగా ఎదుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అంటే చాలా అభివృద్ధి చెందిన ప్రాంతమని అనుకున్నప్పటికీ, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని, పరిశ్రమలను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని వెల్లడించారు. అలాగే కమలాపురి కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు .

## నిజామాబాద్ దాడి ఘటన దారుణం

-మొదటి పేజీ తరువాయి: రాష్ట్రంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఎక్సైజ్, పోలీస్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు మంత్రి. క్రమంలోనే నిజామాబాద్‌లో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని రాజ నర్సింహ అన్నారు. ఇందులు కారకులైన ప్రతి ఒక్కరినీ చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. సౌమ్య ఆరోగ్య పరిస్థితి నిన్నటి కంటే మెరుగైనప్పటికీ.. ఇంకా ఆమె కండీషన్ క్రిటికల్‌గానే ఉందని తెలిపారు. నిమ్స్‌లో సుశిక్షితులైన సీనియర్ వైద్యుల బృందం, సౌమ్యకు అత్యాధునిక వసతులతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. సౌమ్య సంపూర్ణంగా కోలుకుటుందని ఆశిస్తున్నామన్నారు. ఆమె కుటుంబాన్ని అన్నిరకాలుగా ఆదుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. విధి నిర్వాహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. నిందితులపై ఇప్పటికే హత్యాయత్నం కేసు నమోదు చేయించామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. నిమ్స్‌లో సౌమ్యను పరామర్శించిన మంత్రికి ఆమె ఆరోగ్య పరిస్థితిని నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, వైద్యులు వివరించారు.

## రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

-మొదటి పేజీ తరువాయి: ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

-మొదటి పేజీ తరువాయి: ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

## ప్రత్యేక ఆకర్షణగా మోడీ తలపాగా

-మొదటి పేజీ తరువాయి: అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోడీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోడీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు. 2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.

# అంబరాన్నింటిన గణతంత్ర వేడుకులు

-మొదటి పేజీ తరువాయి: పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్‌ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

-మొదటి పేజీ తరువాయి: కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

-మొదటి పేజీ తరువాయి: మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత్ర

-మొదటి పేజీ తరువాయి: మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

# దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

-మొదటి పేజీ తరువాయి: వేడుకల్లో భాగంగా పేట్లబురుజులోని కార్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సీపీ.. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు అత్యంత పవిత్రమైనదని, స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. దేశ భద్రత కోసం వేలాది మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. ఇందుకోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని వివరించారు. పోలీసింగ్‌లో మానవీయ దృక్పథం ఉందన్న ఆయన.. విక్టిమ్, సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్‌తో బాధితులకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేశామని గర్వంగా పేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల కేసుల్లో తక్షణ చర్యలు, 24/7 స్పందన ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని సజ్జనార్ వివరించారు. కేసులు నమోదు చేయడమే కాదు.. బాధితులకు న్యాయం అందేవరకూ పోలీసులదే బాధ్యత అని స్పష్టం చేశారు. నేరాల నివారణే లక్ష్యంగా విధానాన్ని అనుసరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి చేశామని.. ప్రాణ రక్షణే ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు సీపీ. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా, వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలమని, శాంతి భద్రతల పరిరక్షణలో టెక్నాలజీ వినియోగాన్ని పెంచామని చెప్పారు. ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజం సాధ్యమని ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువల పట్ల అందరూ నిబద్ధత చూపాలని తెలిపారు. చట్టం అందరికీ సమానమని, న్యాయం అందరి హక్కు అని సజ్జనార్ స్పష్టం చేశారు.

## అమెరికాలో కుప్పకూలిన ప్రైవేట్ జెట్

-మొదటి పేజీ తరువాయి: ఆదివారం సాయంత్రం 7 గంటల 45 నిముషాలకు మైనేలోని బాంగోర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అవుతుండగా బాంబార్డియర్ ఛాలెంజర్ 600 విమానం కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో 8 మంది ఉన్నారు. ప్రమాదం జరగగానే ఎమర్జెన్సీ ప్రకటించారు. వెంటనే రన్ వేను మూసేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని, ప్రయాణికుల జాడ గురించి ఇంకా తెలియలేదని అధికారులు తెలిపారు. విమానం హోస్టన్ కు చెందిన ఒక కంపెనీపై రిజిస్టర్ అయినట్లుగా సమాచారం. ప్రస్తుతం ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విమానాశ్రయంలో శిథిలాల నుంచి పొగలు పైకి లేస్తున్నాయి.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్..

**- జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**- మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**

నిర్మల్ మండల్ తెలంగాణ పత్రిక జనవరి 26

భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మరియు క్యాంపు కార్యాలయం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో





కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసు అధికారులతో, సిబ్బందితో పోలీసు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, విధులను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండి, న్యాయసేవలు అందించడమే పోలీస్ వ్యవస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ వేడుకలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు,ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది, డి.పి.ఓ సిబ్బంది, హోం గార్డులు, తదితరులు పాల్గొన్నారు.

# జేఎంఏ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**

**- జేఎంఏ వ్యాయామశాలను పునరుద్ధరించాలి**

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 26( తెలంగాణ పత్రిక)

బాబు క్యాంప్ పంచాయతీలోని జవహర్‌లాల్ మెమోరియల్ అసోసియేషన్ (జేఎంఏ) ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలు సూచించేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నునావత్ కుమారి ముఖ్య అతిథిగా, ఎక్స్ ఎంపీటీసీ దుర్గారాశి వెంకన్న విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం నాయకులు కురిమెళ్ళ శంకర్, గ్రామ సీనియర్ నాయకులు దాసరి సుబ్బారావుతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సైడ్



ఎడిటింగ్ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా యువతలో వ్యాయామ లోపం, వృద్ధుల్లో ఆరోగ్య సంరక్షణ, మహిళల ఫిట్‌నెస్ అవసరాలపై చర్చించారు. సర్పంచ్ నునావత్ కుమారి మాట్లాడుతూ జేఎంఏ వ్యాయామశాలను ఆధునిక సదుపాయాలతో నూతన భవనంగా నిర్మించి, ఇండోర్ స్టేడియంగా అభివృద్ధి చేయడం ద్వారా గ్రామ ప్రజలకు శాశ్వత ఆరోగ్య పరిష్కార వేదికను అందించనున్నట్లు తెలిపారు. ఎక్స్ ఎంపీటీసీ దుర్గారాశి వెంకన్న మాట్లాడుతూ, క్రమమైన వ్యాయామం, ఆరోగ్యకర జీవనశైలి ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, అందుకు జేఎంఏ తీసుకుంటున్న ఈ చొరవ గ్రామానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఎంఏ కమిటీ సభ్యులు ఎస్‌కే పాషా, సదా మోహన్‌రావు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య సమస్యలను తెలియజేయడంతో పాటు, సూచించిన పరిష్కార మార్గాలపై అవగాహన పొందారు. ప్రజల ఆరోగ్యం, ఆనందమే లక్ష్యంగా జేఎంఏ చేపడుతున్న కార్యక్రమాలు గ్రామాభివృద్ధిలో ప్రత్యేక విశిష్టతను సంతరించుకున్నాయని వక్తలు అభిప్రాయపడ్డారు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు

సంగారెడ్డి జనవరి 26 (తెలంగాణ పత్రిక)

సంగారెడ్డి 77వ రిపబ్లిక్ డే సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సోమవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ చేసిన సేవలు దేశానికి అభినందనీయమని ప్రత్యేక భారత రిపబ్లిక్ డే అని ఎందుకంటారంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మన తెలంగాణ రాష్ట్రానికి కూడా కొన్ని వసతులు కల్పించారని అలాంటప్పుడు అంబేద్కర్ను ఎప్పుడు ఎవరు మర్చిపోకూడదని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి అన్నప్పుడు పండగ వాతావరణం లో మనం రిపబ్లిక్ డే జరుపుకోవడం ప్రతి పౌరులు ప్రతి పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి జనగణమన పాడుతూ జాతీయ గీతాన్ని ఆలపించి సెలవు చేసి జెండాలు ఎగురవేస్తున్నామంటే అది అంబేద్కర్ రాసిన



రాజ్యాంగం వల్లే అని తెలిపారు. ఈ కార్యక్రమం కి హాజరైన పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నరసిం, ఇతర నాయకులు అందరూ పాల్గొన్నారు.

# 44వ డివిజన్‌లో బీఎస్పీ బలోపేతం

**- 100 కుటుంబాల చేరికతో చింతలచెరువు గోపీకి ప్రజల మద్దతు**

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 26( తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మరింత బలోపేతమైంది. కొత్తగూడెం నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షుడు కొల్లపూడి ప్రవీణ్ ఆధ్వర్యంలో 44వ డివిజన్ బీఎస్పీ అభ్యర్థి చింతలచెరువు గోపీకి మద్దతుగా 100 కుటుంబాలు బీఎస్పీలో చేరాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ, 44వ డివిజన్‌లో చింతలచెరువు గోపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ, బీఎస్పీ పాలనతోనే సామాజిక న్యాయం సాధ్యమని అన్నారు. భద్రాద్రి జిల్లా ఇన్‌చార్జ్ తాండ్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, స్థానిక సమస్యల పరిష్కారానికి బీఎస్పీ కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్, ఉపాధ్యక్షులు కేశపాక కృష్ణ, గద్దల బాబురావు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే బీఎస్పీ బలమని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్ పీకా మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు ఎస్‌కే ముషీర్, పినపాక నియోజకవర్గం నాయకులు నీలం ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, ఎనగంటి సంపత్, 6వ డివిజన్ బీఎస్పీ అభ్యర్థి కాలువ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చండూర్ జనవరి 26 తెలంగాణ పత్రిక

చండూరులో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్డీవో ఆఫీస్ లో ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవి ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, ఎంపీడీవో బి యాదగిరి, మున్సిపల్ కమిషనర్ మల్లేశం, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాజ్ గాంధీ విగ్రహం వద్ద మాజీ సర్పంచ్ కోడిగిరిబాబు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు, ప్రభుత్వ ప్రవేట్ స్కూల్లో జెండా ఆవిష్కరించారు.చేనేత గుర్రం భక్షమయ్య జెండా ఆవిష్కరించారు. ఆధ్వర్యంలో కార్మికులు ప్రభుత్వ కార్యాలయంలో సిబ్బంది తదితరులు అందరూ పాల్గొన్నారు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు.





నిర్మల్ మండల్ తెలంగాణ పత్రిక జనవరి 26

గణతంత్ర దినోత్సవ సందర్భంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, గాంధీ పార్క్, ట్యాంక్ బండ్ లలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ట్యాంక్ బండ్ లో గల అంబేద్కర్ గారి విగ్రహానికి, గాంధీ పార్క్ లో గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ,ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్,పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, పట్టణ బీజేపీ నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య సంగం వాసవి క్లబ్ అద్వర్యములో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

26 జనవరి

భారతదేశం గణతంత్ర దేశముగా ఏర్పడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా వైశ్య సంగం వాసవి క్లబ్ అద్వర్యములో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మెదక్ పొట్టిశ్రీరాములు చౌరస్తా లో జరిపారు. వైశ్య, వాసవి, వనిత క్లబ్ ల భాద్యులు మట్లాడుతు ఎందరో మహనీయుల త్యాగఫలంగా సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని డా.బాబా



సాహెబ్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో ప్రపంచంలోనే పెద్దదైన, గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించి 26-01-1950 రోజున మనకు అందించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన ఆ మహానీ యులను గుర్తుచేసుకొనుట మన భాద్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో మెడిశెట్టి శ్యామ్‌రావ్ వనపర్తి రోహిత్ తొడుపునూరి శివరామ కృష్ణ కొండశ్రీనివాస్ చోల్లేటి హరికృష్ణ రాగి వనజ కొత్త పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**- జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి జనవరి 26 తెలంగాణ పత్రిక

సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు, అధికారులు, కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు, బహుమతులు పంచారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీవో రత్నకళ్యాణి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిజిల్లా కలెక్టరేట్ లోఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సంగారెడ్డి జనవరి 26 (తెలంగాణ పత్రిక)

కలెక్టరేట్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, పాండు, జిల్లా అధికారులు, విద్యార్థులు, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఎస్ రాయికోడ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు






సంగారెడ్డి జనవరి 26 తెలంగాణ పత్రిక...

రాయికోడ్ మండలంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు 26 జనవరి 2026న అత్యంత ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా, జాతీయ జెండా ఆవిష్కరణతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు మరియు తల్లిదండ్రులు కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, కవితలు, ప్రసంగాలు, నృత్యాలు, నాటికలతో దేశభక్తి భావాన్ని చాటిచెప్పారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకోగా, పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్య తను ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులకు వివరించి, భారత రాజ్యాంగ విలువలు, పౌరుల హక్కులుకర్తవ్యాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు తమ ప్రసంగాల్లో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించి, నేటి తరంలో దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతా భావం పెంపొందాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించగా, ఉపాధ్యాయ బృందం సమిష్టిగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం మొత్తం ఆనందోత్సాహాలు, జాతీయ గౌరవ భావాలతో విజయవంతంగా ముగిసింది. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



పెద్దపల్లి, ప్రతినిధి, జనవరి 26( తెలంగాణ పత్రిక )

జనవరి 26వ తేదీ సోమవారం రోజున 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుంది ప్రపంచం లోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణం అని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు.
- అర్హత ఉన్న చివరి లబ్దిదారుడి వరకు సంక్షేమ పథకాల అమలు
- 24 వేల 603 నూతన రేషన్ కార్డులు జారీ
- సన్న వడ్లు పండించిన 1.3 లక్షల రైతులకు 137 కోట్ల 81 లక్షల బోనస్ జమ
- 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9 లక్షల 21 వేల గ్రాస్ సిలిండర్ లు సరఫరా
- 111 కోట్ల 54 లక్షల ఖర్చుతో లక్షా 34 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా
- విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ





పెద్దపల్లి,ప్రతినిది జనవరి 26 (తెలంగాణ పత్రిక )

ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, తో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,

అర్హులైన నిరు పేద కుటుంబాలకు రేషన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 24 వేల 603 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 86,734 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, ఖరీఫ్ 2024-25 సీజన్ కు సిఎంఆర్ రైస్ డెలివరి 100 శాతం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.,వ్యవసాయ రంగం ఆధునీకరించేందుకు ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునః ప్రారంభించి, జిల్లాలో 61 మంది రైతులను ఎంపిక చేసి 23 లక్షల 36 వేల రూపాయల సబ్సీడితో వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. 46 వేల 507 మంది రైతుల నుండి 3 లక్షల 10 వేల 450 మెట్రిక్ టన్నుల సన్న వడ్లు కొనుగోలు చేసి 137 కోట్ల 81 లక్షల బోనస్ రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. జిల్లాలో కోటి 68 లక్షల రూపాయల సబ్సీడితో మరో 3180 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మహాలక్ష్మీ పథకం క్రింద జిల్లాలోని 1,18,781 మంది లబ్దిదారులకు 9,30,027 గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సీడితో 500 రూపాయలకే పంపిణీ చేశామని ,ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 169 కోట్ల 29 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 6166 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి లబ్దిదారులకు ప్రతి వారం నిర్మాణ పురొగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామన్నారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 1,34,896 మంది కుటుంబాలకు 111 కోట్ల 55 లక్షల సబ్సీడి భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు. టీజీ రెడ్కో ద్వారా మంథని, నంది మేడారం, శ్రీరాంపూర్, అప్పన్నపేట లో 12 కోట్ల రూపాయల వ్యవయంతో 1 మెగా వాట్ సామర్థ్యం చొప్పున విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం అని చెప్పిన మహాత్మ గాంధీ స్పూర్తితో 2025-26 ఆర్థిక సంవత్సరంలో నరేగా క్రింద జిల్లాలో 66 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 45 వేల 695 కుటుంబాలకు ఉపాధి చేకూర్చామని, జిల్లాలో 7716 మంది స్వశక్తి సంఘాలకు 477 కోట్ల 86 లక్షల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాలను, వడ్డి లేని రుణాల పథకం క్రింద 8 కోట్ల 48 లక్షల నిధులు విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళలకు ఆర్థిక , వ్యాపార నిర్వహణలో శిక్షణ ఇచ్చుటకు పెద్దపల్లి లోని రంగంపల్లి వద్ద వీ- హబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టింది. రాజీవ్ ఆరొగ్య శ్రీ క్రింద మన జిల్లాలో 91 కోట్ల 14 లక్షలు ఖర్చు చేస్తూ 37 వేల 53 మంది రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని ఆసుపత్రి వద్ద చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, నంది మేడారంలో 5 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేశామని, 51 కోట్లతో జిల్లా కేంద్రంలో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథనిలో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.187 కోట్ల 23 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 18 కొత్త రొడ్లు, 119 కోట్లతో కునారం ఆర్.ఓ.బి, 160 కోట్ల 30 లక్షల రూపాయలతో గోదావరిఖని లో చేపట్టిన 350 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని 2025-26 సంవత్సరంలో 18 జాబ్ మేళాలు నిర్వహించి 290 మంది యువతకు ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు . అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 16 కోట్ల 77 లక్షల ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పించామని, 41 లక్షలతో 468 పాఠశాలలకు గ్యాస్ సిలీండర్ లు, స్టవ్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎస్టీ, ఎస్సి, బీసీ, మైనార్టీ గురుకుల ద్వారా విద్యార్థులకు పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలకు విజయవంతంగా ఎన్నికలను నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు పంచాయతీ పరిపాలన పై ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, పోలీస్ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

కరీంనగర్ టౌన్,జనవరి26(తెలంగాణ పత్రిక)

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరై కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు పలువురు నేతలు, పార్టీ శ్రేణుల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 1950 జనవరి 26న భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవం గా అవతరించి



నేటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆరోజు ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితంగా ఈరోజు స్వాతంత్రం సిద్ధించింది, 1950 జనవరి 26న బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాణం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో నియమించిన రచన కమిటీ ద్వారా రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు, భారతదేశ నేడు అన్ని రంగాల్లో ప్రపంచంలోనే ఒక గొప్ప ప్రజాస్వామ్యం గల దేశముగా గణతంత్ర దేశంగా ఫరుడవిల్లుతున్నదంటే నాడు ఆ నాయకులు చేసిన ఆలోచన విధానం, చేపట్టిన కార్యక్రమాల వల్లనే సాధ్యమైందని తెలియజేస్తూ ఈ సందర్భంగా ఆ మహా నేతలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభిమానులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమం లో పత్తి మధుకర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ఎండి తాజ్, బానోతు శ్రవణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, కర్ర సత్త ప్రసన్నారెడ్డి, వెన్నం రజిత రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, మహమ్మద్ అజీమ్, మునిగంటి అనిల్, కుర్రపోచయ్య, ఎండి చాంద్, బత్తిని చంద్రయ్య గౌడ్, మాదాసు శ్రీనివాస్, జొన్నల రమేష్, హాజీ, అహమ్మద్ అలీ,ఆసిఫ్, ముక్క భాస్కర్, ఊరడి లతా, ములకల ప్రవీణ్, జక్కని ఉమాపతి, విక్టర్, సిరికొండ శివప్రసాద్,నాగుల సతీష్,ఓకంటి రవీందర్ రెడ్డి, సత్తినేని శ్రీకాంత్,మాజీద్ అలీ ఖాన్, సుదర్శన్, శిల్ప, చింతల కిషన్, పొలాస వాసు, సలీమ్ ఉద్దీన్,అహ్మద్ హుస్సేన్, నూనె గోపాల్ రెడ్డి, రాచర్ల పద్మ, కట్ట సింహ రాజ్ చారి, ఎర్ర శ్రీనివాస్, సుధాకర్ నాయక్, రంగనాయక, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

- జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జనవరి 26 తెలంగాణ పత్రిక




నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీసు పరేడ్ వాహనంపై పరేడ్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరాలను వెల్లడించారు.ఆ తర్వాత కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీసుల ఉత్తమ సేవలకు గాను పలువురికి మెడల్స్ అందించారు. ఉత్తమ పనితీరుకు ప్రశంసా పత్రాలు కొలమానమని తెలిపారు. రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్ళను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిళ, అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, భైంసా ఎఎస్పీ రాజేష్ మీనా, అదనపు ఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్రా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# రేపటి నుంచి అమీన్పూర్‌లో మినీ మేడారం సమ్మక్క సారక్క జాతర

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 26 తెలంగాణ పత్రిక

మినీ మేడారంగా పేరుగాంచిన అమీన్పూర్ సమ్మక్క సారక్క జాతర రేపటి నుంచి ప్రారంభం కానుంది. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం, అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఈ నెల 28, 29, 30, 31 తేదీల్లో నాలుగు రోజులపాటు జాతరను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షులు నీలం బిక్షపతి తెలిపారు. హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉండటంతో అమీన్పూర్ సమ్మక్క సారక్క జాతరకు హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. మేడారానికి వెళ్లలేని భక్తులు ఇక్కడ అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లిస్తే మేడారంలో లభించే పుణ్యమే లభిస్తుందనే విశ్వాసంతో వేలాది మంది భక్తులు జాతరలో పాల్గొంటారని తెలిపారు. ఈ కారణంగానే అమీన్పూర్ సమ్మక్క సారక్క జాతరను భక్తులు మినీ మేడారంగా అభివర్ణిస్తున్నారని చెప్పారు.

**మేడారం సంప్రదాయాల ప్రకారమే జాతర**

మేడారం చిలకలగుట్ట నుంచి తీసుకువచ్చిన కుంకుమ భరణితో, మేడారంలో ఎలా అయితే



అమ్మవారి జాతర నిర్వహిస్తారో, అమీన్పూర్‌లో కూడా అదే సంప్రదాయాలు, ఆచారాలతో సమ్మక్క సారక్క జాతరను నిర్వహిస్తామని నీలం బిక్షపతి తెలిపారు. జాతర మొదటి రోజు జోగిని శ్యామల బోనం సమర్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, అదే రోజు సారలమ్మ గద్దె మీదకు వస్తారని చెప్పారు. రెండో రోజు సమ్మక్క గద్దె మీదకు రావడంతో ప్రధాన పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. తదుపరి రోజుల్లో అమ్మవార్లకు ప్రత్యేక నైవేద్యాలు, మొక్కుల చెల్లింపులతో జాతర ఘనంగా కొనసాగుతుందని వివరించారు.

**పకడ్బందీ ఏర్పాట్లు**

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్



శాఖ, జిహెచ్ఎంసి శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు నీలం బిక్షపతి వెల్లడించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలతో పాటు భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను అందుబాటులో ఉంచామని తెలిపారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఎవరికీ అసౌకర్యం కలగకుండా సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ జాతరను ప్రజలు కన్నుల పండుగలా జరుపుకుంటారని, భక్తులు శాంతియుతంగా సహకరించాలని నిర్వాహకులు కోరారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు.. అభివృద్ధికి చిరునామా పటాన్చెరు





**- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్**

**- అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు 77 మీటర్ల జాతీయ జెండాతో మార్చ్ ఫాస్ట్**

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 26 తెలంగాణ పత్రిక

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సహకారంతో, ప్రజల అండదండలతో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పటాన్చెరు డివిజన్ పరిధిలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. జిహెచ్ఎంసి, మైత్రి మైదానం, ఎంపీడీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, ముదిరాజ్ భవన్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మైత్రి మైదానంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, మినీ ఇండియాగా పేరుగాంచిన పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన ప్రజలను కుటుంబ సభ్యుల్లా ఆదుకుంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను సాకారం చేసే దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా అశ్వాలతో కలిసి 77 మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అందర్నీ ఆకట్టుకుంది. అలాగే నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పరేడ్‌లు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలకు ప్రథమ బహుమతిగా రూ. 20,000, ద్వితీయ బహుమతిగా రూ. 15,000, తృతీయ బహుమతిగా రూ. 10,000 అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి పాఠశాలకు రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 4 లక్షల 40 వేల నగదు బహుమతులను ఎమ్మెల్యే జిఎంఆర్ స్వంత నిధులతో అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జైపాల్, మాజీ కార్పొరేటర్ సపానదేవ్, తహసిల్దార్ హరి బాబు, ఎంపీడీవో యాదగిరి, డీఎస్పీ ప్రభాకర్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎంఈఓలు నాగేశ్వరరావు నాయక్, రాథోడ్, సీఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్గేరా గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



తెలంగాణ పత్రిక జనవరి 26 ప్రతినిధి

గణతంత్ర దినోత్సవం వేడుకను పురస్కరించుకొని హులగేరా గ్రామంలో ఘనంగా జెండా వందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న పెద్దలు చిన్నలు యువకులు పాల్గొనడం జరిగింది. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని హులగేరా గ్రామ సర్పంచ్ గొల్ల నరసింహ యాదవ్ గారు మాట్లాడుతూ ఈ గణతంత్ర దినోత్సవం గురించి అనేక మంచి సందేశాలు, మహనీయుల గురించి దేశానికి చేసిన వారి సేవలు గురించి, దేశ సైనికుల గురించి వారి త్యాగాల గురించి అనేక విషయాలు ఈ గణతంత్ర దినోత్సవ వేడుక నాడు గ్రామ ప్రజలందరికీ తన సందేశాన్ని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ అధికారి, వాడు మెంబరులు, మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగింది.

## సిద్దార్థ విద్యాలయంలో ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

భిక్కనూరు,జనవరి 26 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల సిద్దార్థ విద్యాలయంలో 77వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గౌరవ ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో దేశ స్వాతంత్ర్య సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు క్రీడా పోటీలు నిర్వహించారు,ఈ క్రమంలో ముఖ్య అతిథులుగా విద్యాలయ ప్రిన్సిపల్, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు,ఉదయం నుంచే పిల్లలు ఉత్సాహంగా సిద్ధమై, జాతీయ పతాక ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థులు ప్రస్తుతించిన నృత్య, గీతాలు,ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా దేశ వైభవాన్ని స్వాతంత్ర్య సమరయోధుల గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకున్నారు.క్రీడల్లో విజేతలకు బహుమతుల వితరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు మొదటి బహుమతిగా మెడల్స్ రెండవ, మూడవ స్థానాలు సాధించిన పిల్లలకు మెమొంటోలు, ట్రోఫీలు, సర్టిఫికెట్లు, వంటి బహుమతులు అందజేశారు,ఈ క్రీడల ద్వారా పిల్లల్లో క్రీడా స్ఫూర్తి, బృంద సహకారం,ఆరోగ్యకరమైన పోటీ భావన పెంపొందిందని నిర్వాహకులు తెలిపారు. కారెస్పాండెంట్ బండి సుధాకర్ మాట్లాడుతు "ఘనతంత్ర దినోత్సవం దేశ వైభవాన్ని,ఐక్యతా భావాన్ని ప్రతిబింబిస్తుంది అని తెలియజేశారు. ఈ వేడుకలలో విశేషాల్లో ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యాలయ ప్రిన్సిపల్ లింగాల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతు,"ఇలాంటి వేడుకలు పిల్లల్లో దేశభక్తి,క్రీడా ఆసక్తిని పెంచుతాయి. ముఖ్యంగా క్రీడల్లో పాల్గొన్న ప్రతి పిల్లవాడు విజయం సాధించినట్టే" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు రాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది.

## మార్చాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 26

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ,వివిధ యువజన సంఘాల కార్యాలయాలపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ,అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈ స్వాతంత్ర్య సంబరం ఎందరో మహనీయుల త్యాగ ఫలితం. మనకోసం ప్రాణాలర్పించిన మహానుభావుల ఆత్మలకు శాంతి కలగాలి. స్వాతంత్ర్య సమరయోధులు చూపిన బాటలో మనమంతా ముందుకు సాగాలి. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఇది, వారు చెప్పిన మాటలను గుర్తు చేసుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించేలా ముందడుగు వేద్దాం. దేశభక్తితో మన హృదయాలను నింపుకోవలసిన సమయం ఇది. ఘనమైన మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తూనే, ప్రపంచంలోని అన్ని దేశాలకన్నా మన భారతదేశమే మిన్న అనేలా గణతంత్ర ఉత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఖాజమైనోద్దీన్ ,నామాని శ్రీను, మొహమ్మద్ షబ్బీర్, ప్రగతి యువజన సంఘం సభ్యులు యూసుఫ్ బాబా, ఆవ గణేష్, సాబేర్, మధు గౌడ్, నాకినామోని ప్రశాంత్, మహేష్,జహీర్, జహంగీర్, ఓర్స శివ, యశ్వంత్, తదితరులు ఉన్నారు.

## హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్ .ఎస్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 26, తెలంగాణ పత్రిక

వేములవాడ: వేములవాడ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎస్ ఎస్ సి బోర్డ్ ఎగ్జాంలో మంచి మార్కులు సాధించాలని రాజన్న సిరిసిల్ల జిల్లాకుమంచిపేరుతీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమానికి సహకరించిన జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయ బృందానికి ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న సంకల్పంతో సమాజ అభివృద్ధికి, తమ వంతు పాత్రగా సమాజసేవే లక్ష్యంగా హరి హర చారిటబుల్ ట్రస్ట్ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ టీచర్స్, హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బండ వేణు, సింహాచలం హరీష్, రమేష్, ఓదెల నరేష్, చేకూర్తి నవీన్, శ్రీను, అనిల్, పాల్గొన్నారు

## డబల్ బెడ్ రూంల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావు**




పెద్దపల్లి,, ప్రతినిధి, జనవరి 26 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా యూ ఐ డీ ఎఫ్ (అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ నిధులు )ద్వార కూనరం రోడ్ లో గల డబల్ బెడ్ రూంల వద్ద 1.3 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయరామణరావు శంకుస్థాపన చేశారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చందపల్లి డబుల్ బెడ్ రూమ్ లకు వెళ్లే దారి ఇతరత్ర అభివృద్ధి కొరకు దాదాపు 2 కోట్ల రూపాయలు పై చిలుకు ఖర్చు చేస్తున్నామని రాంపల్లి డబుల్ బెడ్ రూంల వద్ద ఒక్క కోటి మూడు లక్షల రూపాయలతో ఇంటర్నల్ రోడ్లు స్ట్రోమ్ వాటర్ నిర్మాణం పూర్తి చెయ్యడం జరుగుతుందని డబుల్ బెడ్ రూంల వద్ద లైట్లు ఏర్పాటు చేస్తామని రోడ్లకు ఇరువైపుల చెట్లను పెంచి మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో పట్టణంలోని 3,21,36 వార్డ్ లకు సంబందించిన 29 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు, నాయకులకు మీడియా మిత్రులకు ధన్యవాదలు తెలియజేసారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,మేనేజర్ లింగయ్య,అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్ మున్సిపల్ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ బి వి ఆర్ ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



కరీంనగర్ టౌన్,జనవరి26(తెలంగాణ పత్రిక)

ఆర్ బి వి ఆర్ ఆర్ బి. ఈడి కాలేజీ ఆవరణలో 77వ ఘనతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరహరి జగ్గ రెడ్డి , కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, కోశాధికారి మాధుకర్ రెడ్డి , సంయుక్త కార్యదర్శులు రామ్ రెడ్డి , జగన్నాథ రెడ్డి , భాస్కర్ రెడ్డి , కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి , రాజేందర్ రెడ్డి ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ బి. ఈడి కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘుల ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



భిక్కనూరు, జనవరి 26 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కుల సంఘాల ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, ఈ క్రమంలో భిక్కనూరు పట్టణంలో ముదిరాజ్ సంఘంలో అధ్యక్షులు బండి రాములు జెండా ఆవిష్కరణ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నాడు బ్రిటిష్ కాలం నాటి భారత ప్రభుత్వం చట్టం 1935 రద్దయింది, దీంతో భారత్ సర్వసత్తాక ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా అవతరించింది,1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది,అందుకే ఈరోజు రిపబ్లిక్ డే జరుపుకుంటున్నాం అని తెలియజేశారు, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలు పూర్తి అవుతున్న మా ముదిరాజ్ కులం ఆర్థికంగా సామాజికం గా అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి ఆర్థికంగా వెనుకబడి ఉన్న అధిక సంఖ్యలో రాష్ట్రంలో బీసీ జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజు లకు ప్రభుత్వాలు ఆలోచన చేయాలని ఈ సందర్భంగా కోరారు,ఈ క్రమంలో ముదిరాజ్ వివిధ పాండిల అధ్యక్షులు బత్తుల లక్ష్మీ నర్సింలు,పసుల చంద్రం,బత్తుల బిక్షపతి,ఉల్లెంగల రాజు,బండి స్వామి, గంగల యాదగిరి,నీల అంజయ్య,ఉప్పరి రాములు, అరిగే నర్సింలు, బాసం స్వామి, తునికి జగదీశ్వర్,బత్తుల క్రాంతి, బత్తుల చిరంజీవి, బత్తుల సిద్ధరాములు, నీల భూమయ్య, బోండ్ల శేఖర్,బండి సత్యనారాయణ,గంగల రవీందర్ నాయకులు కులసంఘల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే సందర్భంగా భిక్కనూరు పి,హెచ్,సి నుండి అవార్డుకు ఎంపిక

– జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం



భిక్కనూరు, జనవరి 26 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిపబ్లిక్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దివ్య జెండా ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ దివ్య మాట్లాడుతు విధులు నిర్వహిస్తున్న హెల్త్ అసిస్టెంట్ సతీష్, నర్సింగ్ అధికారి హరిత,భిక్కనూరు సబ్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న సంతోషి,ఆశా కార్యకర్తకు బెస్ట్ అవార్డును జిల్లా కేంద్రంలో రిపబ్లిక్ డే రోజున కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు, ఈ సందర్భంగా డాక్టర్ దివ్య మాట్లాడుతు జిల్లాస్థాయిలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరును బట్టి జిల్లా కలెక్టర్ గారు భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ముగ్గురికి అవార్డు రావడం చాలా గర్వంగా ఉందని సిబ్బంది అందర్నీ అభినందించారు, ఈ క్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి విద్య శాఖలో ముగ్గురు ఉద్యోగులకు అవార్డులు



సంగారెడ్డి జనవరి 26 (తెలంగాణ పత్రిక)

సంగారెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా విద్యా శాఖలో ముగ్గురు ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగ అవార్డులు లభించాయి. పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య. టీజీ ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా డీఈఓ కార్యాలయం ఎడి శంకర్, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ ప్రణయ్ ఈ అవార్డులను వారి చేతుల మీదుగా అందుకున్నారు. వీరిని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అభినందించారు. జిల్లాలో విద్యారంగం లో మూడు అవార్డులు రావడం గర్వంగా ఉందని డీఈవో తెలిపారు అదేవిధంగా పోలీస్ పరేడ్ మైదానంలో పిల్లలు చేస్తున్నటువంటి విన్యాసాలను చూసి అందరూ తిలకించారు. రిపబ్లిక్ డే అంటే ప్రతి విద్యార్థి విద్యార్థులు అందరూ కలుపుకొని చేసుకునే పండగని ఆయన తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

– జాతీయ జెండాను ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
– ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ శాఖల పై ప్రసంగం
– ప్రభుత్వ పథకాలు, సంక్షేమ వివరాలతో కూడిన శకటాలు, స్టాళ్లు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 26, తెలంగాణ పత్రిక

గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్యాంప్ కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ భక్తి గీతాలపై విద్యార్థుల నృత్యాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

స్టాళ్లు.. శకటాలు..

పోలీస్ శాఖ, చేనేత జౌళి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, అగ్నిమాపక శాఖ, ఎస్డీఆర్ఎఫ్, వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో తమ తమ శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్ళను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కలిసి పరిశీలించారు. వాటి వివరాలను ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయ, ఉద్యానవన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, చేనేత & జౌళి శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక శాఖ, రోడ్డు రవాణా శాఖ శకటాలు పూర్తి వివరాలతో అద్భుతంగా తీర్చిదిద్దగా, విశేషంగా ఆకట్టుకుంది. దివ్యాంగుల కోసం స్కూటీ రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ 17, పలువురు విద్యార్థులకు ల్యాప్ టాప్, 5జీ స్మార్ట్ ఫోన్ పంపిణీ చేశారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంఘ రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఉత్తమ శకటాలు ప్రదర్శించిన శాఖల అధికారులు, విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన వివిధ శాఖలకు చెందిన 273 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందిచారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా విచ్చేసిన అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఇటీవలే మన జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అందరి సహకారంతో సజావుగా నిర్వహించుకున్నాము. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు. నేటి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ జిల్లాలో అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మీ ముందు వివరిస్తున్నాను. రైతు భరోసా, రుణ మాఫీ రైతు భరోసా పథకం కింద 149 కోట్ల 27 లక్షల రూపాయలు లక్ష 26 వేల 278 మంది రైతులకు ఇవ్వడం జరిగినది. రైతు రుణ మాఫీ పథకం ద్వారా 46 వేల 492 రైతులకు.. 370 కోట్ల 75 లక్షల రూపాయల లాభం చేకూరింది.

మహాలక్ష్మి పథకం

మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 59 లక్షల జీరో టికెట్లపై మహిళలు ఉచిత ప్రయాణం చేశారు. ఆహార భద్రతా కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు రూ.500/- లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయబడుచున్నది. జిల్లాలో 93 వేల 104 కుటుంబాలు లబ్ది పొందుచున్నారు.

ఇందిరా మహిళా శక్తి

ఇందిరా మహిళా శక్తి కింద వేములవాడ, సిరిసిల్ల మున్సిపాలిటీలలో మెప్మా ద్వారా 2 కోట్ల 10 లక్షలతో 102 ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగినది. తొమ్మిది మండల సమాఖ్యల ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం జరిగినది. 2 వేల 837 స్వయం సహాయక బృందాలకు 382 కోట్ల 97 లక్షల తో బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించడం జరిగినది. అర్హత గల మైనారిటీ మహిళలకు మొదటి విడతగా 495 కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగినది.

గృహ జ్యోతి

ఈ పథకం కింద మార్చి 2024 నుంచి డిసెంబర్ 2025 వరకు 21 లక్షల 65 వేల 626 జీరో బిల్లులు జారీ చేసి, 84 కోట్ల 32 లక్షల రూపాయలను చెల్లించడం జరిగింది.

ఇందిరమ్మ ఇండ్ల పథకం

స్వంత ఇంటి కలను నిజం చేయుటకు రాష్ట్ర



ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నది. 7 వేల 408 ఇండ్లు మంజూరు చేయడం జరిగినది. ఒక్క ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నది. ఇప్పటి వరకు 185 ఇండ్ల నిర్మాణము పూర్తైనది. వీటీఏడీఏ ద్వారా రాజ రాజేశ్వర దేవస్థానం అభివృద్ధి దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజరాజేశ్వరస్వామి దేవస్థానం పలు అభివృద్ధి పనులతో ముందుకు సాగుతున్నది. ప్రధాన ఆలయ విస్తరణ, అభివృద్ధి, బద్ధి పోచమ్మ గుడి అభివృద్ధి, రోడ్ల విస్తరణ, నిత్య అన్నదాన సత్రం నిర్మాణం, గుడి చెరువు అభివృద్ధి, బోటింగ్ తో పాటు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారి సహకారంతో నాంపల్లి గుట్ట పైన యుద్ధ విమానం ఏర్పాటు మొదలగు అభివృద్ధి పనులు చేస్తున్నాము. ఇప్పటి వరకు 291 కోట్ల రూపాయలు మంజూరు కాగా, ఇంకా వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 980 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగినది.

ప్రజారోగ్యానికి భరోసా

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. రెండు నూతన పీహెచ్ సీ భవనాలు ప్రారంభమైనవి. నాలుగు పీహెచ్ సీలు, 17 సబ్ సెంటర్ భవనాలు ప్రగతిలో ఉన్నవి. ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ ఏడాది 51% ప్రసవాలు జరిగినవి. గర్భవతులు, బాలింతలకు రవాణా, పౌష్టిక ఆహారం, అత్యవసర మందులు, రక్త పరీక్షలు, ఆపరేషన్స్, నవజాత శిశువు సంరక్షణ ఉచితముగా కల్పిస్తున్నాము. జిల్లాలోని ప్రజలందరికీ 24/7 అత్యవసర వైద్య సేవల కొరకు 12 వాహనాలు అందుబాటులోకి తేవడం జరిగినది. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా 90 రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతున్నది.

నేతన్నలకు చేయూత

సిరిసిల్లలోని నేతన్నలకు నేతన్న పొదుపు, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాలు అమలు చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో రూ.50 కోట్ల కార్పస్ ఫండ్ తో నూలు బ్యాంక్ ఏర్పాటు చేసినది. 6 కోట్ల 22 లక్షల మీటర్ల ఇందిరమ్మ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల నేత పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అందించింది. కార్మికులకు నిరంతరం ఉపాధి అందుతుంది.

పారిశ్రామిక ప్రగతి

జిల్లాలోని అపెరల్ పార్క్ నందు గోకులదాస్ ఇమేజెస్, పంక్చువేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలు 9 కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రారంభించాము. 1 వేయి 900 మందికి ఉపాధి కల్పించడం జరిగినది. 309 ఎకరాలలో ఫుడ్ ప్రొసెసింగ్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడమైనది.

విద్యా వికాసం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా వేములవాడ నియోజక వర్గానికి 200 కోట్ల తో మంజూరు అయినది. బాలిక సాధికారిక లక్ష్యంతో నడుస్తున్న 13 కేజీబీవీ విద్యాలయాల్లో విద్యార్థులకు ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సు, ఎంసెట్ ఇతర పోటీ పరీక్షల్లో శిక్షణ ఇస్తున్నాం. 486 పాఠశాలలో ఐసీటీ ల్యాబ్స్ కల్పించి ఎఫ్ ఎల్ పీల ద్వారా డిజిటల్ మాధ్యమంలో 38 వేల మంది విద్యార్థులకు బోధించడం జరుతున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, హాస్టళ్ళలో డైట్, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం భారీగా పెంచడం జరిగింది. కామన్ డైట్ ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతున్నది. జిల్లాలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన వసతుల కల్పనకై 1 కోటి 81 లక్షల రూపాయలు, అలాగే ప్రయోగశాలల అభివృద్ధికి ఒక్కో కళాశాలకు 50 వేల రూపాయల చొప్పున మంజూరు కాబడినవి.

తాగునీటి సరఫరా

సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లాలో నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నాము. ఈ మేరకు సంబంధిత శాఖాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.సన్నాలకు రూ. 500 బోనస్ ఈ ఖరీఫ్ లో 2 లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించి 645 కోట్ల రూపాయలను 49 వేల 8 మంది రైతుల ఖాతాలలో జమ చేయబడినది. రూ. 500 చొప్పున 3 కోట్ల 59 లక్షల రూపాయలను 1 వేయి 541 మంది రైతులకు సన్న రకాల బోనసు కింద చెల్లించడమైనది.

కొత్త రేషన్ కార్డులు:

జిల్లాలో 1 లక్ష 94 వేల 415 రేషన్ కార్డులు ఉండగా, 5 లక్షల 71 వేల 958 మందికి ప్రతి నెల 665 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేయబడుతున్నది. జిల్లాలో జనవరి, 2025 నుంచి 22 వేల 68 కొత్త రేషన్ కార్డులు ఇచ్చాము. కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్లు: కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్ కింద 1 వేయి 50 మంది గీత కార్మికులకు ఉచితంగా కిట్లు అందించాం. ఉచిత చేప పిల్లల పంపిణీ: జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని 348 చెరువుల్లో 1 కోటి 36 లక్షల చేప పిల్లలను 100% సబ్సిడీపై నీటిలో వదలడం జరిగినది. 5 చెరువులలో 100% సబ్సిడీపై 29 లక్షల 80 వేల మేలు రకాలైన రొయ్య పిల్లలను విడుదలకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగినది. మహిళా, శిశు, వృద్దులు, దివ్యాంగుల సంక్షేమం వృద్దుల కొరకు జిల్లాలో ఆశ్రమాలు ఏర్పాటు చేసి 41 మందికి సేవలు అందించడం జరుగుతుంది. వృద్దుల డే కేర్ సెంటరును కూడా ప్రారంభించడం జరిగింది. 25 మంది ట్రాన్స్ జెండర్స్‌కి గుర్తింపు కార్డ్స్ అందించాము. సఖి కేంద్రం ద్వారా 1 వేయి 364 కేసులు పరిష్కరించడం జరిగినది. దివ్యాంగ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందించడం జరిగింది. ఆర్థిక స్వావలంబన పథకం క్రింద దివ్యాంగులకు పెట్రోల్ పంపు ఏర్పాటు చేయడం జరిగినది. 104 మంది దివ్యాంగులకు 96 లక్షల 89 వేల రూపాయలు సబ్సిడీ అందించి స్వయం ఉపాధిని ప్రోత్సహించడం జరుగుతున్నది. అనాథ పిల్లల కోసం నెలకు 4 వేల రూపాయల చొప్పున 112 మందికి మిషన్ వాత్సల్య పథకం క్రింద స్పాన్సర్ షిప్ అందించడం జరిగినది. “ఆరోగ్య లక్ష్మి” లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో 18 వేల 838 మంది 6 నెలల నుంచి 3 ఏండ్ల పిల్లల ఒక్కొక్కరికీ నెలకు 2.5 కి.గ్రా. బాలామృతం ప్యాకెట్, 16 గ్రుడ్లు టేక్ హోం రేషన్ గా అందించడం జరుగుతున్నది. జిల్లాలో 8 నూతన అంగన్వాడీ భవనాలు నిర్మించడం జరిగినది. వేములవాడ లో నూతన ఐసీడీఎస్ భవనాన్ని ప్రారంభించడం జరిగింది.

చేయూత పెన్షన్లు:

జిల్లాలో 1 లక్ష 16 వేల 612 మంది వృద్దులు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, టెకేదార్లకు మరియు ఎయిడ్స్, ఫైలేరియా, డయాలసిస్ పేషంట్లకు ప్రతి నెలా 25 కోట్ల 60 లక్షల రూపాయలు చేయూత పెన్షన్ కింద పంపిణీ చేయడం జరుగుతుంది.భూ భారతి భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 2025లో నూతన భూభారతి చట్టం అమలులోకి తెచ్చి పోర్టల్ ప్రారంభించింది. ఈ చట్టంలో భాగంగా భూమి కొలతల సమస్యల పరిష్కారానికి జిల్లాలో 66 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించడం జరిగినది. గ్రామ పంచాయతీల వికాసం:గ్రామ పంచాయతీలలో పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ 1 వేయి 203 మంది మల్టీ పర్పస్ వర్కర్లను నియమించి, ప్రతి నెలా రూ.9500/- చొప్పున చెల్లించడం జరుగుతున్నది. జిల్లాలో 9 నూతన జీపీ భవనాలు నిర్మించడం జరిగినది. మునిసిపాలిటీల వికాసం: సిరిసిల్ల, వేములవాడలో జంక్షన్ల సుందరీకరణ, వివిధ వార్డులలో ఆధునిక మరుగుదొడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతున్నది. అమృత్ 2.0 పథకం క్రింద మంచి నీటి సరఫరా అభివృద్ధి పనులు కూడా చేయడం జరగుతున్నది.

ప్రజా సమస్యల పరిష్కారం:

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఈ సంవత్సరం వివిధ శాఖలకు సంబంధించిన 3074 దరఖాస్తులను పరిష్కరించడం జరిగినది. ప్రజల సమస్యల పరిష్కారమే ముఖ్యమైన ఏకైక లక్ష్యంతో నేను మరియు నా జిల్లా యంత్రాంగం చిత్తశుద్దితో పనిచేస్తున్నాము. జిల్లాలోని వివిధ శాఖల ద్వారా నిరంతరంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నాం. ఇందుకు కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు,జిల్లా అధికారులకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు. గణతంత్ర వేడుకల సందర్భంగా మీ అందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, డీ ఎస్ పీ నాగేంద్రచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ విక్టర్**

కామారెడ్డి, జనవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖల శకటాలను తిలకించిన అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థిని





విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం శాఖల ప్రగతిపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవోలు పార్థ నరసింహా రెడ్డి, వీణ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్క రించారు.

# జాతీయ జెండాకు అవమానం

**– తాడ్వాయి తహశీల్దార్ కార్యాలయంలో అపశ్రుతి**

కామారెడ్డి ,జనవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో మండల్ రెవెన్యూ కార్యాలయం పై సోమవారం జాతీయ జెండాకు అవమానం చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో జాతీయ జెండాకు అవమానం చోటుచేసుకుంది. స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ ఘటన స్థానికులను, దేశభక్తులను తీవ్ర విస్మయానికి గురి చేసింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే, ఆవిష్కరణ సమయంలో జెండాకు వేసిన చిక్కుముడి విచ్చుకోకపోవడంతో కొద్దిసేపు జాతీయ జెండాను పైకి, క్రిందకు లాగారు. అయినప్పటికీ ముడి విచ్చుకోకపోవడంతో జెండాను కిందికి దించి, ఆవిష్కరణ సమయంలో మధ్యలోనే ఎగరవేసి ఆవిష్కరించి వందనం సమర్పించారు. జెండాను పూర్తిస్థాయిలో ఎగురవేయకుండానే మధ్యలోనే ఆవిష్కరించడం పై అక్కడ ఉన్న నాయకులు, ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. జాతీయ జెండా విషయంలో అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది జాతీయ



పతాకానికి జరిగిన అవమానమని పలువురు విమర్శించారు. గౌరవప్రదంగా జరగాల్సిన వేడుకలో ఇలాంటి నిర్లక్ష్యం సరికాదని దేశభక్తులు మండిపడుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారి తహశీల్దార్ శ్వేతను దిశ వివరణ కోరగా, జెండాను గౌరవప్రదంగా ఎగురవేయాలన్నదే మా సంకల్పం. జెండాను పైవరకు ఎగురవేస

# అక్రిడిటేషన్ల సవరణ జీవో పై టీ యూ డబ్ల్యూ జె హర్షం

కామారెడ్డి, జనవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టి యు డబ్ల్యూ జే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయి లో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు. కార్డుల సంఖ్య భారీగా తగ్గనున్న నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి 239 జీవో ప్రకారం జారీ అయిన కార్డుల సంఖ్యనే వర్తింపచేయాలని కోరారు.

**కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు మరోసారి మొండిచెయ్యి**

గతంలో రాష్ట్రస్థాయిలో కేబుల్ ఛానల్ లకు 12 కార్డులు చొప్పున ఐ అండ్ పి ఆర్ ద్వారా జారీ చేశారని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ సవరణ జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. యూనియన్ గా మా అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఈ విషయమై సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను వెంటనే కలిసి మరోమారు చర్చిస్తామని, అప్పటికీ స్పందించకపోతే ఈ రెండు అంశాలపై భవిష్యత్ కార్యాచరణ త్వరలో వెల్లడిస్తామన్నారు.

# దేశభక్తి స్ఫూర్తితో గీతంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**– జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రొ-వీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు**

**– అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 26 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో సోమవారం (26 జనవరి 2026) గాంధీ కూడలిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా, దేశభక్తి స్ఫూర్తితో నిర్వహించారు. వందేమాతరం ఇతివృత్తంగా, ఆత్మనిర్భర్ భారత్ భావనతో అనుసంధానించిన ఈ వేడుకలు సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్య విలువలు, స్వావలంబన పట్ల జాతి నిబద్ధతను ప్రతిబింబించాయి. ఉదయం 9 గంటలకు గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో విద్యా సంస్థల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు, నిరంతర శ్రేష్ఠత ద్వారా విశ్వవిద్యాలయాలు దేశ అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తమ తమ రంగాల్లో ప్రపంచ స్థాయి ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో నిబద్ధతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ భద్రతా సిబ్బంది, ఎన్సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. గీతం విద్యార్థి విభాగాలైన కళాకృతి, అన్వేష క్లబ్బులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేకంగా బిహు నృత్యం ఆహూతులను విశేషంగా అలరించాయి. ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, భద్రతా సిబ్బందికి వారి అంకితభావ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. గీతం స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు తేనేటి విందుతో ముగిశాయి. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొనగా, ఈ కార్యక్రమం వారందరినీ ఐక్యంగా, దేశభక్తి భావంతో ఏకం చేసింది.



## బీరంగూడ త్రివేణి కిడ్స్ స్కూల్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 26 తెలంగాణ పత్రిక

బీరంగూడలోని త్రివేణి కిడ్స్ స్కూల్‌లో భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో జాతీయ గీతంతో ముగింపుతో దేశభక్తి ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు. ప్రధాన అతిథిగా హాజరైన రాహుల్ కాంబ్లే, విద్యార్థులకు భారత రాజ్యాంగ విలువలు, దేశభక్తి ప్రాముఖ్యతను వివరించారు. త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించడం త్రివేణి లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో సి.ఆర్.ఓ సాయి నరసింహ, స్కూల్ ప్రిన్సిపల్, క్యాంపస్ ఇన్‌చార్జ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు ప్రతి ఒక్కరి మనసును తాకాయి.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత కావాలి

**– గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు**





కరీంనగర్ టౌన్,జనవరి26(తెలంగాణ పత్రిక)

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు కాపాడేందుకు ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర రాజ్యానికి మన రాజ్యాంగమే పునాది అని, ఇందులో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలు మన దేశానికి ప్రాణవాయువులాంటివని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలు అందించిన విలువను పాటించాల్సిన అవసరం ప్రతిపౌరునిపై ఉందన్నారు. అప్పుడు ప్రజల్లో జాతీయ భావం పెంపొందుతుందని, తద్వారా దేశ సమగ్రత మరింత పటిష్టవంతమవుతుందన్నారు. ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, తిమ్మాపూర్,మానకొండూర్,గన్నేరువరం,శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్, నందగిరి రవీంద్రచారి,ముస్కు ఉపేందర్ రెడ్డి, గోపగోని బస్వాగౌడ్, మానకొండూర్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, బెజ్జంకి దేవస్థానం చైర్మన్ జెల్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, కరివేద సింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్ కుమార్, పోలు రాము, రాములు యాదవ్, కొత్త తిరుపతిరెడ్డి, పొన్నాల సంపత్, చింతల లక్ష్మారెడ్డి,సిహెచ్ తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుమల్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మందల బక్కారెడ్డి, బండి మల్లేశం, మ్యాడ తిరుపతిరెడ్డి, నాగిశెట్టి రాజయ్య, ఎండీ ఇర్ఫాన్,మడుపు ప్రేమ్ కుమార్, కోంద్ర సురేష్, తాళ్లపల్లి నరేష్, మాశం రామకృష్ణ, బందెల మహేందర్, రేవెల్లి రాజలింగు, పిట్టల సత్తయ్య, మర్రి కొమురయ్య, అరుణ్, గట్టు తిరుపతి, పలకల మహేందర్ రెడ్డి, చిలువేరు శ్రీనివాసరెడ్డి, బైర సంతోష్, పులి సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, గంగ తిరుపతి, చెట్టి రాజు, గాధం స్వామి, రావుల నర్సయ్య, రావుల నర్సయ్య,బొనగం శ్రీనివాస్, బోనగరి అర్జున్,పుర్మ నారాయణ రెడ్డి, కోరుకొప్పుల శ్రీనివాస్,బండిపెల్లి సత్యం, గంగుల అయిలయ్య,చింతల శ్రీధర్ రెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్,విజయేందర్, తిరుపతిరెడ్డి, నాంపెల్లి తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి,జనగాం రాజయ్య,రమేష్, మహేశ్,షారుఖ్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక

GENERAL NEWS

## జిల్లా గ్రంధాలయ సంస్థ సంగారెడ్డి కేంద్ర గ్రంధాలయం లో ఘనంగా గణతంత్ర దినోత్సవం





**సంగారెడ్డి జనవరి 26 (తెలంగాణ పత్రిక)...**

సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ కేంద్ర గ్రంధాలయం సంగారెడ్డి యందు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రంధాలయం సంస్థ అధ్యక్షుడు శ్రీ అంజయ్య గారు మరియు కార్యదర్శి శ్రీమతి శ్రీ వసుంధర గారు జాతీయ పతక ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది మరియు బ్రెయిలీ గ్రంధాలయ సిబ్బంది, అదేవిధంగా గ్రంధాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య గారు మాట్లాడుతూ, 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, అదేవిధంగా దినదినం అభివృద్ధి చెందుతున్న మన కేంద్ర గ్రంధాలయం సంగారెడ్డి అందు 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ అంజయ్య గారు మరియు కార్యదర్శి శ్రీమతి వసుంధర గారు జాతీయ పథకాలు ఇస్తున్న చేయడం జరిగినది. ఈ సందర్భంగా మునుముందుకు పోతున్నటువంటి గ్రంధాలయ సంస్థను సంగారెడ్డి లో పెద్ద గ్రంధాలయంగా చేయడమే లక్ష్యమని ఆయన తెలిపారు.

## మునగాల మండల సర్పంచ్‌ల ఫోరం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక.

**– అధ్యక్షుడు అమరబోయిన మట్టయ్య, ప్రధాన కార్యదర్శి వేమూరి సత్యనారాయణ**





**మునగాల : జనవరి 26 (తెలంగాణ పత్రిక)**

మునగాల మండలం సర్పంచ్ ల ఫోరం కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కార్యవర్గం లో ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గణపవరం సర్పంచ్ అమరబోయిన మట్టయ్య, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి. నర్సింహా పురం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ, స్వంతత్ర. గౌరవ అధ్యక్షులు విజయ రాఘవాపురం సర్పంచ్ సుంకర పిచ్చయ్య ఉపాధ్యక్షులు గా బరాఖత్ గూడెం సర్పంచ్ చల్లా గురవయ్య, టిడిపి. కోశాధికారి కృష్ణానగర్ సర్పంచ్ బేతం లలితా రామిరెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడువాయి సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాసర్ల వెంకట్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి పరామర్శ





**ఆత్మకూరు జనవరి 26, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బింగి మొగిలి ఆకస్మికంగా మృతిచెందారు. కాగా సోమవారం విషయం తెలుసుకున్న పద్మశాలి కుల పెద్ద, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్ రూపాదేవి, వార్డు సభ్యులు కొంపెల్లి రవీందర్, ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు మున్ముందు అన్ని విధాల సహకారం అందే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్**
**-వివిధ ప్రభుత్వ పథకాల. శకటాలు ప్రదర్శన**
**-వివిధ పాఠశాల విద్యార్థినీ**
**-విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 26 జనవరి**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 77 రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి కలెక్టరేట్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. మెదక్ నియోజక వర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ డి. వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా పాలనాధికారి కలెక్టర్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం గణతంత్ర దేశముగా ఏర్పడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా విచ్చేసిన స్వాతంత్ర సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా పౌరులకు, అధికారులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగఫలంగా సిద్దించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో ప్రపంచంలోనే పెద్దదైన, గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించి 26-01-1950 రోజున మనకు అందించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన ఆ మహనీయులను గుర్తుచేసుకొనుట మన భాద్యత అని గుర్తు చేశారు. ఈ సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో జిల్లా ప్రగతి ని, సంక్షేమ పథకాలను మీతో పంచు కోవడానికి సంతోషిస్తున్నాను అని తెలిపారు.

### మహాలక్ష్మి

మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 62 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 126 కోట్ల 57 లక్షల రూపాయల లబ్ది చేకూరింది అని అన్నారు.

### గృహజ్యోతి

గృహజ్యోతి కార్యక్రమం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకుంటున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంది. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 28 వేల 811 మంది వినియోగదారులకు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 84 కోట్ల 58 లక్షల సబ్సిడి అందచేసింది. అన్నారు.

### రైతు భరోసా

రైతు భరోసా పథకం కింద ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున, వానా కాలం 2025-26 సంవత్సరమునకు గాను మొత్తం 2,62,043 మంది రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు జమ కావడం జరిగింది. ఈ పథకం ద్వారా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు సంవత్సరానికి ప్రతి ఎకరాకు 12000/- రూపాయల చొప్పున, అంటే ప్రతి సీజన్ కు 6000/- రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. అని తెలిపారు.

### రైతు రుణమాఫీ

దేశంలో ఎన్నడు జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. 2 లక్షల రూపాయలు వరకు ఏకకాలంలో ఋణ మాఫీ చేయడంతో రాష్ట్రం లోని రైతాంగం నేడు పండగ జరుపుకుంటుంది. మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది అని అన్నారు.

### రాజీవ్ ఆరోగ్యశ్రీ

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలుచేయడంతో పాటు, ఈ పథకం ద్వారా పేదలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 31 వేల 041 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 85 కోట్ల 18 లక్షల 47 వేల రూపాయల ప్రభుత్వ ఖర్చుతో నెట్వర్క్ ఆస్పత్రులలో శస్త్ర చికిత్సలు చేయించ బడినవిఅని వివరించారు.

### 500 రూపాయలకే వంట గ్యాస్

ఈ పథకం లో భాగంగా ఇప్పటి వరకు 1,26,961 మంది లబ్దిదారులకు 4,68,195 గ్యాస్ సిలిండర్లు రూ.500/- లకే సప్లై చేయడం జరిగింది మరియు దీనికిగాను ఇప్పటి వరకు 13.18 కోట్ల రూపాయలు సబ్సిసిడి క్రింద ప్రభుత్వం ఖర్చుచేసినది. తెలిపారు.

ధాన్యం కొనుగోలు మరియు సన్నాలకు రూ.500 బోనస్

2 2025-26 శ 1,04,371 శ శ 3,77,914.880 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 902.84 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయటం జరిగింది. సన్న ధాన్యం 1,43,212.240 మెట్రిక్ టన్నులు 37,416 మంది రైతుల నుండి సేకరించటం జరిగింది. మరియు క్వింటాలుకు రూ. 500/- ప్రకారం బోనస్ కింద 32,193 రైతుల ఖాతాలలో 61.53 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమచేయటం జరిగింది అన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఈ పథకము కింద ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల సబ్సిడి పై రూ.460.45 కోట్లతో మొదటి విడతలో (9209) ఇండ్లు మంజూరి చేయడం అయినది, ఇప్పటికే (6377) ఇండ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయి, అందులో భాగంగా నిర్మాణ ప్రగతిని బట్టి (4796) మంది లబ్ది దారులకు వారి ఖాతాలలో రూ.101.29 కోట్లు జమ చేయడం జరిగినది. చెప్పారు.

### ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ

ఈ ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగుకు ఇప్పటి వరకు 371 మంది రైతులచే 1629 ఎకరాల విస్తీర్ణములో 457 లక్షల రూపాయల సబ్సిడీతో ఆయిల్ పామ్ తోటల సాగు చేపట్టడం జరిగినది. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా 476 మంది రైతులకు 1156 ఎకరాల విస్తీర్ణములో బిందు మరియు తుంపర సేద్య పరికరాలకు 381.64 లక్షల సబ్సిడీ అందించడం జరిగింది.

వివరించారు.

### విద్య

మెదక్ జిల్లా లోని రామాయంపేట్ మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు 200 కోట్ల రూపాయలతో ప్రారంభించడం జరిగిందని తెలుపుట కు సంతోషిస్తున్నాను అని వెల్లడించారు.

### జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

జిల్లాలో చేయూత పించండ్ల పథకం ద్వారా 1 లక్ష 09 వేల 572 శ లబ్దిదారులకు 24 కోట్ల 52 లక్షల రూపాయలు పించనులు పంపిణి చేయడం జరిగింది అని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజి ద్వారా 5 వేల 683 సంఘాలకు రూ. 564 కోట్ల 40 లక్షల ఋణాలు అందించడం జరిగింది. 2025-26 సంవత్సరములో 2023-24 మరియు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి వడ్డీ లేని ఋణాలు క్రింద 10,574 సంఘాలకు గాను రూ.21.68 కోట్ల వడ్డీ డబ్బులు మంజూరు చేయడం జరిగినది అని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మెదక్ జిల్లలో 1 లక్ష 94 వేల 322 మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరలు పంపిణీ చేయడం జరిగినది. అని తెలిపారు.

### మెప్మా

ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 450 స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 57 కోట్ల 73 లక్షల రూపాయల రుణాన్ని మంజూరి చేయడం జరిగింది. 2023-24 మరియు 2024-25 సంవత్సరమునకు వడ్డీలేని రుణాల పంపకం ద్వారా 854 మహిళా సంఘాలకు 3 కోట్ల 9 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మంజూరి చేయడంజరిగింది. స్త్రీ నిధి పథకం ద్వారా ఇప్పటి వరకు 473 స్వయం సహాయక సంఘ సభ్యులకు 13 కోట్ల 48 లక్షల రూపాయలు ఋణాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ఇందిరా మహిళా శక్తి“లో భాగంగా 2025-26 సంవత్సరము లో నుండి ఇప్పటి వరకు 152 వ్యక్తిగత యూనిట్ల లక్ష్యం కు 5కోట్ల 38 లక్షల 70 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లాలో 03 క్యాంటీన్ లు మహిళా సంఘాల ద్వారా నిర్వహించడం జరుగు తుంది. రామాయంపేట్, నర్సాపూర్ మరియు తూప్రాన్ మునిసిపాలిటీలలో 18,480 ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణి చేయడం అలాగే

### అటవీ శాఖ

జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా 37 లక్షల 10 వేల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటివరకు 38 లక్షల 33 వేల మొక్కలు నాటడం జరిగింది.

### మత్స్య శాఖ

2025-26 సంవత్సరానికి గాను 100% రాయితీ ఉచిత చేప పిల్లల పంపకం లో బాగముగా (913) చెరువులలో 345.54 లక్షల చేప పిల్లలు రూ.358.168 లక్షల ఖర్చుతో విడుదల చేయడం జరిగినది. దీని వలన 15761 మంది మత్స్య కారులు ప్రత్యక్షముగా జీవనోపాదిని పొందు చున్నారు. సాగు నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ

### మధ్య తరహా ప్రాజెక్ట్

ఘనపూర్ ఆనకట్ట మధ్య తరహా ప్రాజెక్ట్, కొల్చారం మం. చిన్న ఘనాపూర్ దాని ఆనకట్ట ఎత్తు పెంచుటకై మరియు పునరుద్ధరణకై ప్రభుత్వము రూ.4364.00 లక్షలు మంజూరు చేసినది మరియు వాటి పునరుద్ధరణ పనులు 57.28% పూర్తి అయినవి. ఎత్తు పెంచుట పనులు పురోగతిలో ఉన్నది. వీటీ ద్వార 21625 ఎకరాల నుండి 26625 ఎకరాల వరకు సాగులోకి వస్తాయి. వనదుర్గా ప్రాజెక్ట్ (ఘన్పూర్ ఆనికట్) కెనాల్ సిస్టమ్, చిన్నఘన్పూర్ (గ్రామం), కుల్చారం (మం) మెదక్ (జిల్లా)లో కాలువ బ్యాలెన్సునుల ఆధునీకీకరణకై ప్రభుత్వము రూ.5032.50 లక్షలు మంజూరు చేసినది మరియు వాటి పునరుద్ధరణ పనులు జరుగు తున్నాయి.

### 56 % శాతం పనులు పూర్తియైనవి.

విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసిపాలిటీ లు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మ కమైన అభివృద్ధి సాదించడం జరిగిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను. శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడం లో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అనిముగించారు.

# అభివృద్ధి పథంలో కామారెడ్డి జిల్లా ముందు వరసలో ఉంది

**– జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్**

కామారెడ్డి , జనవరి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ప్రగతి పథంలో ముందంజలో ఉందని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఓపెన్ టాప్ జీప్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్ పరేడ్ను తిలకించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పారదర్శకంగా పాలన నడిచే ఉద్దేశ్యంతో ప్రజాపాలన కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో గత వానాకాలంలో పండిన 4,57,101 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి రూ. 1,092 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1,98,159 మంది రైతులు రైతు బీమాకు అర్హత కలిగి ఉన్నారని, గత ఏడాది చనిపోయిన 554 మంది రైతుల కుటుంబాలకు రూ. 27.70 కోట్లు ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2,07,423 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 100.41 కోట్ల బోనస్ చెల్లించడం జరిగిందని తెలిపారు. మార్కెట్



ఆధ్వర్యంలో 4,23,247 క్వింటాళ్ల మొక్కజొన్నను 21 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసి 32.98 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామన్నారు 9 కొనుగోలు కేంద్రాల ద్వారా 61 వేల 870 క్వింటాళ్ల సోయాబీన్ కొనుగోలు చేసి 15 కోట్ల 23 లక్షలు, 13,062 మెట్రిక్ టన్నుల పత్తిని సేకరించి సీసీఐకి విక్రయించడం జరిగిందన్నారు ఇప్పటివరకు 14 కోట్ల రైతులకు చెల్లించామన్నారు జిల్లాలో 293241 రేషన్ కార్డు దారులకు 6000 32 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేశామన్నారు. జిల్లాల మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 1,51,342 మంది లబ్ధిదారులకు ఐదు లక్షల 58వేల 981 గ్యాస్ సిలిండర్ పంపిణీ చేశామని తెలిపారు దీనికోసం ప్రభుత్వం 16 కోట్ల ఐదు లక్షల సబ్సిడీ అందించింది అన్నారు ఈ ఏడాది బ్యాంకు లింకేజీ ద్వారా 9000 అవుతుంది మహిళ సంఘాలకు 727 కోట్ల 30 లక్షల నిధులు శ్రీనిధి సహకార బ్యాంకు ద్వారా 8129 మంది సభ్యులకు 80 కోట్ల 14 లక్షలు కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు ఉచిత పసుపు పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 6 కోట్ల 42 లక్షల మంది ప్రయాణించాలన్నారు తద్వారా మహిళలకు 23 కోట్ల 98 లక్షలు లబ్ధి చేకూరిందాన్ని తెలిపారు బీసీ ఎస్సీ ఎస్టీ వసతి గృహాలు నిర్వహణ కోసం ప్రభుత్వం 24 కోట్ల 97 లక్షల వర్క్ చేసిందని జిల్లాలో 1142 మంది విద్యార్థులకు 7 కోట్ల 57 లక్షల కోట్లు ప్రకార వేతనాలు అందించినట్లు వివరించారు. గృహ లక్ష్మీ పథకం ద్వారా ఒక 1,70,000 328 మంది వినియోగదారులకు విచిత్ర విద్యుత్ అద్దుతుందని తెలిపారు జిల్లాలో ఇందిరమ్మ పథకం ద్వారా 12 వేల 72 ఇండ్లు మంజూరు కాగా 9040 ఇండ్లు నిర్మాణం ప్రారంభమయ్యాయని ఇందులో 2419 ప్రెస్ మీట్ లెవెల్ 97 ఇండ్లు గోడల వరకు 2,746 ఇల్లు స్లాబ్ లెవెల్ వరకు పనులు జరగగా 106 ఇల్లు పూర్తయ్యాయని వివరించారు ఇప్పటివరకు లబ్ధిదారులకు 101 కోట్ల 32 లక్షల రూపాయలు వారి ఖాతాలలో జమ చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఏఎస్పీ చైతన్య రెడ్డిజిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అధికారులు ప్రదర్శించిన వివిధ శాఖల శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# మేడారం భక్తులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు

**– ఆర్టీసీతో సురక్షిత ప్రయాణం..సుఖమయ దర్శనం**
**– ఆర్టీసీ ప్రత్యేక బస్సులను వినియోగించుకోవాలి**
**– మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయండి**
**– ప్రజా రవాణాలో ఆర్టీసీ పాత్ర కీలకంగా ఉండాలి**
**– కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**– ఘనంగా మేడారం ప్రత్యేక బస్సుల ప్రారంభోత్సవం**

భద్రాద్రి కొత్తగూడెం : జనవరి 26( తెలంగాణ పత్రిక)

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల కోసం కొత్తగూడెం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు.



స్థానిక బస్టాండులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన బస్సులకు పచ్చజెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర సమయంలో భక్తులకు ఎటువంటి రవాణా ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ యాజమాన్యం ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ఎంతో సురక్షితమని, భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని బస్సులు నడపాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా కార్మికులు, పేద ప్రజలు అధిక సంఖ్యలో ఈ జాతరకు తరలివెళ్తారని, వారి సౌకర్యార్థం బస్టాండ్‌లో తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. జాతర ముగిసే వరకు నిరంతరం బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, మెకానిక్ ఫోర్ మెన్ వాకా వెంకటేశ్వర్లు, వై నాగేశ్వర్ రావు, కె మోహన్ రావు, విజయలక్ష్మి, ఎంప్లాయిస్ యూనియన్, సిపిఐ నాయకులు కందుల భాస్కర్, గెడ్డాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, అన్నెం లక్ష్మీనారాయణ, మిర్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చుదిద్దుతా : మంత్రి పొంగులేటి

**– రూ. 2.5 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**– గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టింది**
**– అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు**

తెలంగాణ పత్రిక జనవరి 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఏదులాపురం : రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

### నిధుల వరద.. అభివృద్ధి బాధ్యత నాదే..

ఈ పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు



శంకుస్థాపన చేశారు. అలాగే గుడిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ-1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

### కమీషన్ల కోసమే గత ప్రభుత్వం ఆరాటం..

ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి ఘాటు విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కడితే లక్షల కోట్ల కమీషన్లు వస్తాయనే ఆశతోనే గత పాలకులు దానిపై



దృష్టి పెట్టారు. కానీ పేదలకు ఇళ్లు కడితే కమీషన్లు రావనే సాకుతో ఆ పథకాన్ని పూర్తిగా విస్మరించారు" అని మండిపడ్డారు. పేదవారి కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని ప్రకటించారు.రైతు సంక్షేమానికి పెద్దపీట సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వం పై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు

హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక)

వాసవి వనితా క్లబ్, జమ్మికుంట ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు అయిత శ్రీలత నివాసం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా క్లబ్ సభ్యులు పాల్గొని దేశభక్తి గీతాలు ఆలపిస్తూ గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సభ్యులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ వేడుకలు స్థానికంగా అందరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించాయని క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత అధ్యక్షురాలు అయితే శ్రీలత ప్రధాన కార్యదర్శి చౌక్కారపు జ్యోతి కోశాధికారి మధ్య సురేఖ చార్టెడ్ ప్రెసిడెంట్ గర్రెపల్లి అరుణాదేవి. జోన్ చైర్పర్సన్ అఖిలండమ్ వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ముథోల్: 26జనవరి(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముథోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా సోమవారం జరుపుకున్నారు. దీంతో తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీలత, స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ రవీందర్ నాయక్, ఎంపీ డీవో కార్యాలయంలో ఎంపీడీవో లవకుమార్, మండల విద్యా వనరుల కార్యాలయంలో ఎంఈఓ రమణా రెడ్డి, ఐసిడిఎస్ కా ర్యాల యంలో ఇంచార్జ్ సీడీపివో సరోజిని,వ్య వసా య పరిశోధన స్థానంలో శాస్త్ర వేత్త దినేష్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రచన,ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో సూపర్డెంట్ అనిల్ కుమార్ జాదవ్ ,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ అసోసియేట్ ప్రొఫెసర్ పవన్ కుమార్ పాండే,జూనియర్ కళాశాలలో కనక మహాలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ షబానా ఎజాజోద్దీన్,ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు షఫీ ఉల్లా ఖాన్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చాత రాజు దుర్గాప్ర సాద్, అక్షర, రబింద్ర,శ్రీ సర స్వతి పాఠ శాలల్లో జరికోట్ సుభాష్, అసంవార్ సాయినాథ్, సారథి రాజు, చైతన్య ఆధ్వర్యంలో అధ్యక్షులు దప్కల్ సాయి, జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం తెలిపారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ నాయకులు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

## ఘనంగా జాతీయ జెండా ను ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు



కోదాడ : జనవరి 26 (తెలంగాణ పత్రిక)

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కోదాడ పట్టణంలోని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్. అంజి యాదవ్ ఆధ్వర్యంలో వారి నివాసం నందు ఏర్పాటుచేసినటువంటి జాతీయ జెండా ను సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కౌన్సిల్ నెంబర్ సుంకర లింగారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, జల్లా జనార్దన్ రావు, ఓరుగంటి పురుషోత్తం, కట్టగోజు నాగేంద్ర చారి, కొండ్ల రవి, వంగాల పిచ్చయ్య, సంపేట భాగ్యరాజ్ గౌడ్, దేవునిరి లక్ష్మి, షేక్ ఖాజాబీ, ఇస్లావత్ రవి నాయక్, కొదుమూరి విశ్వేశ్వరరావు, నునావతు శీను నాయక్, డి. సాంబయ్య, రామచంద్ర రావు తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గాలతో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు




భిక్కనూరు,జనవరి 26 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాలతో 77వ గణతంత్ర వేడుకలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా భిక్కనూరు పట్టణ గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో అన్ని వర్గాలకు కృషి చేస్తుందని,ఆర్థికంగా వెనుకబడిన వారిని దృష్టిలో పెట్టుకొని గృహ నిర్మాణం కోసం డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసిందని పేర్కొన్నారు,ఈ రకంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు,ఈ క్రమంలో గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి మహేష్ గౌడ్, ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి,వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమకొండ కోటలో ఘనంగా జరిగిన గణతంత్ర వేడుకలు



కామారెడ్డి ,జనవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో77 వ గణతంత్ర వేడుకలు సోమవారం రంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ విక్టర్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాజేష్ చంద్ర జాతీయ పథకాన్ని ఎగురవేసి నా తంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు కాగా దుమ్ముకొండ గడికూటలో సంస్థానా అధ్యక్షులు వారసుడు కామినేని అనిల్ పథకాన్ని ఎగురవేసి వైభవం గా గణతంత్ర వేడుకలను నిర్వహించారు నిర్వహించి ఎంతో విద్యార్థులు ఉపాధ్యాయులు మేధావులు వేలాదిమంది గడికూటలో సందర్శించి కొన్ని గంటలపాటు ఆనందాన్ని పంచుకున్నారు. గడికోటలో జరిగిన ఈ కార్యక్రమాలలో దోమకొండ ట్రస్ట్ మేనేజర్ బాబ్జి ట్రస్ట్ ప్రతినిధులుమాజీ జెడ్పిటిసి తీగల తిరుణాల గౌడు తో పాటు గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అందరం కలిసి అభివృద్ధి చేసుకునే విధంగా ప్రయత్నాలు కొనసాగించాలని అందుకు ఎల్లవేళలా తాను గ్రామ అభివృద్ధికి సహకారం ఉంటుందని అనిల్ గ్రామ పెద్దలకు వివరించారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి : మంత్రి పొంగులేటి



తెలంగాణ పత్రిక జనవరి 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం : భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుందని కొనియాడారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజా స్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,జనవరి26(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిందం నరసయ్య మాట్లాడుతూ 26 జనవరి మన దేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన రోజనీ, రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును, గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటు న్నామన్నారు. దేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం, ఇది ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పిస్తుందన్నారు. ఈ చారిత్రాత్మక దినాన, భారతదేశ స్వాతంత్ర్యం కోసంపోరాడినసమరయోధులను రాజ్యాం గాన్ని రూపొందించిన డా. బి.ఆర్. అంబేద్కర్ ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ మహనీయుల త్యాగాల వల్లే నేడు మనం స్వేచ్ఛాయుతమైన ప్రజాస్వామ్య దేశంలో నివసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, బొంతల రాణి, చిందం అంజి, నరాల ప్రవీణ్, బొంతల కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ పతాకాన్ని ఎగరవేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ టౌన్,జనవరి26(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పార్లమెంట్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, జాతీయ సమైక్యతను, సమగ్రతను పరిరక్షిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభదినం సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నవభారత నిర్మాణం మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ గణతంత్ర దినోత్సవం నాడు మన రాజ్యాంగ విలువలను స్మరించుకుంటూ, పాటిస్తూ ప్రధాని మోడీ నాయకత్వ సారథ్యంలో చేపట్టిన వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రధాని మోదీ సారథ్యంలో భారతదేశము విశ్వ గురువుగా అవతరించడం ఖాయమన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు,మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్



రావు, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి, దండు కొమరయ్య, దాడి సుధాకర్, తనకు సాయి, నవీన్ లతోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్

కోదాడ : జనవరి 26 (తెలంగాణ పత్రిక)

కోదాడ మున్సిపాలిటీలో శానిటరీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ తన సేవలకుగాను గుర్తించి సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పారిశుధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో సురేష్ చూపిన నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారం అందజేశారు. ముఖ్యంగా స్వచ్ఛత కార్యక్రమాలు, డ్రైయినేజీ నిర్వహణ, పారిశుధ్య కార్మికుల సమన్వయంతో పని చేయడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజారోగ్యం కోసం శానిటరీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని. అంకితభావంతో పనిచేసే ఉద్యోగులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని సురేష్కు సూచించారు.అవార్డు అందుకున్న సురేష్ మాట్లాడుతూ. తనకు ఈ గౌరవం లభించడం ఎంతో ఆనందంగా ఉందని, మున్సిపల్ కమిషనర్, ప్రజాప్రతినిధులు, సహచరుల



సహకారంతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని అన్నారు. ముందుకూ ఇదే విధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నమడూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

- సర్పంచ్ మైదం జోగేశ్వర్

దేవరుప్పుల, జనవరి 26 (తెలంగాణ పత్రిక):

చిన్నమడూరు గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నా ఊరు నా వారసత్వం పై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మైదం జోగేశ్వర్ మాట్లాడుతూ గ్రామానికి ఎంతో చరిత్ర ఉందని, గ్రామంలో ఎంతకాలంగా సైబీరియా కొంగలు పుట్టింటి లాగా సందర్శిస్తున్నాయన్నారు. వాటిని చూడడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రతినిత్యం అనేకమంది వస్తున్నారన్నారు. అంతేకాకుండా గ్రామంలోని ఆలయాలను కూడా సందర్శిస్తున్నారన్నారు. పర్యాటక కేంద్రం లాగానే గ్రామం మారిపోయిందని, గ్రామం లో గుడి గోపురాలు, వేణుగోపాలస్వామి శివాలయం, అభయాంజనేయ స్వామి దేవాలయాలతో పాటు గోపి చెరువు ను అభివృద్ధి చేసుకొని పర్యాటక కేంద్రంగా ప్రయత్నం చేద్దాం అన్నారు. గ్రామ సర్పంచిగా బాధ్యతాయుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే



ప్రయత్నం చేస్తానన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కౌలాస్ కోట పై ఎమ్మెల్యే క్యాంపు వద్ద జెండా ఎగరేసిన జుక్కల్ ఎమ్మెల్యే

కామారెడ్డి, జనవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లాజుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌలాస్ కోట మీద జాతీయ జెండా నో సోమవారం ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ, భారత రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను గుర్తు చేశారు. దేశ అభివృద్ధి, సమైక్యత, శాంతి కోసం ప్రతి పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాలను ఉత్సాహంగా వీక్షించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చిన్నారులను అభినంది స్తూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణను పెంపొంది స్తాయని అన్నారు.. గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత బలపరిచాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతి నిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి అదనపు ఖర్చులు తగ్గించుకోవాలి ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 26, తెలంగాణ పత్రిక.



అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించ ˇబోయే పబ్లిక్ టాయిలెట్లకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అనంతరం స్థానిక రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై మంజూరైన వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులైన రైతులకు అందజేశారు రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి ఖర్చు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సబ్సిడీ పథకాలను అమలు చేస్తోందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, వ్యవసాయ శాఖ ఏడిఏ పెంట్యాల రవికుమార్ ఏవో పర్సా శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కోటగిరి జిపిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

- సర్పంచ్ బర్ల మధుకర్

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 26.



కోటగిరి మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ బర్ల మధుకర్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండల ప్రజలకు వివిధ శాఖల అధికారులకు తాజా మాజా ప్రతినిధులకు గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులకు 77వ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విష్ణు ఉప తహసిల్దార్ మధు వివిధ శాఖల అధికారులు మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుసేన్ వార్డ్ మెంబర్లు వివిధ పార్టీల అధ్యక్షులు యువకులు గ్రామ పంచాయతీ ఈవో ముజాఫర్ బేగ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

– పాల్గొన్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, జనవరి 26:( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ప్రియా, తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, శంకర్రావు, తాటి ప్రసాద్,సాయిబాబా, సలీం, చాట్ల వంశీ, చేవెళ్ల రాజు, రంగ రమేష్ గౌడ్, మామిళ్ళ రమేష్, గడ్డం మీది మహేష్, నర్సుల మహేష్, మున్ను, ఉన్నారు.

## రాజ్యాంగ విలువలు కాపాడితేనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది : ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





అశ్వరావుపేట ఆర్సీ, జనవరి 26,తెలంగాణ పత్రిక.

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. అశ్వరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయం, వ్యవసాయ కళాశాల, అలాగే పలు ప్రెస్ క్లబ్‌లలో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా కొనసాగాలంటే ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు.

## జగిత్యాల అర్బన్ కాలనీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జగిత్యాల అర్బన్, జనవరి 26, (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని అర్బన్ కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలనీలోని పద్మశాలి సేవా సంఘ కార్యాలయం వద్ద సంఘ పెద్దలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి భారతావని కీర్తిని చాటారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను స్మరిస్తూ వారికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. నేటి తరం యువతలో దేశభక్తి పెంపొందాలని, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వేడుకల అనంతరం స్థానిక కాలనీ వాసులకు మరియు చిన్నపిల్లలకు స్వీట్లు పంపిణీ చేసి పండుగ వాతా వరణంలో వేడుకను ముగించారు.



ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం కమిటీ సభ్యులు మరియు కుల బంధువులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు చంద్రుగొండ మండలంలో ఘనంగా నిర్వహణ

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 26, తెలంగాణ పత్రిక.

దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్రుగొండ మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు, దిమ్మెల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంబేద్కర్ విగ్రహాల వద్ద అంబేద్కర్ యువసేన నాయకులు పుష్పాంజలి ఘటించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఆటో యూనియన్ కార్యాలయాలు, అడ్డాల వద్ద ఆటో యూనియన్ నాయకులు జెండా ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. మండలమంతటా దేశభక్తి నినాదాలతో వాతావరణం ఉత్సాహంగా మారింది.



## ఇల్లంతకుంట వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక)

ఇల్లందకుంట వాసవి క్లబ్ అండ్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించి జనగణమన గీతాలతో జెండా ఎగురవేయడం జరిగింది. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కండెం వేణు, సెక్రటరీ చిదురాల వెంకటేశ్వర్లు, కోశాధికారి గుండా అన్వేష్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు నూక సరిత,సెక్రటరీ గుండా రజినీ, కోశాధికారి గోలి శకుంతల, రీజినల్ సెక్రటరీ గుండా కేదారి, జెడ్ సీ అయిత రమేష్, పూర్వా ఆధ్యక్షులు వంగల ప్రవీణ్ కుమార్, మాజీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ ,దొడ్డ వెంకటేశ్వర్లు, సూధం సత్యనారాయణ వాసవి క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.



## ఇప్పేపల్లి గ్రామంలో ఘూనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి),జనవరి 26,

మొగుడంపల్లి మండలంలోని ఇప్పేపల్లి గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ మామిడిగి కవితగారి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం దేశం యొక్క ప్రతిభను, మరియు దేశ ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచ దేశాల యొక్క రాజ్యాంగాల కన్నా భారతదేశ రాజ్యాంగం ఎంతో గొప్పదని,సుదీర్ఘమైనదని గుర్తు చేసుకొని గ్రామంలోని పెద్దలు, యువకులు మహిళలు చిన్న పిల్లలు అందరూ పాల్గొని ఎంతో సంతోషంగా గణతంత్ర దినోత్సవన్ని జరుపుకొన్నారు.

## దోమకొండ మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



కామారెడ్డి, జనవరి 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుధాకర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడు తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం పై ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ తర పార్టీల మండల నాయకులు వారి జండా గద్దల వద్ద పథకాలను ఎగురవేసి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు మిఠాయిలు పంచుకున్నారుఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ మధుసూదన్ రావు, ఎక్సైజ్ ఎస్ ఐ దీపిక, పోలీసు సిబ్బంది, మండల అధికారులు, ప్రజాప్రతి నిధులు, కార్యాలయ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొని గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తు చేసుకున్నారు. దేశభక్తి నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.

## సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు ఉత్తమ అవార్డు



సంగారెడ్డి జనవరి 26 (తెలంగాణ పత్రిక)...

సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఉత్తమ సేవలు అందించి నందుకు గాను సోమవారం సంగారెడ్డి లోని పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, మరియు టీజీ ఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి చేతులమీదుగా ఉత్తమ అధికారి అవార్డును అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తనకు ఈ అవార్డు రావడం ఆనందంగా ఉందని ఇదే స్ఫూర్తితో మరింత మెరుగ్గా పనిచేస్తానని తెలిపారు. సంగారెడ్డి మున్సిపల్ ఆఫీస్ లో మాత్రం తగ్గేది లేదంటున్న మున్సిపల్ కమిషనర్. ఆయన మాట్లాడుతూ న్యాయపరంగా ఏ పనులను అయినా చేయడానికి సిద్ధంగా ఉంటాను గాని అడ్డా దొడ్డ పనులు చేయడానికి నేను సరిగ్గా లేనని తెలపడం మూలంగా ఆయనకు అవార్డు దక్కడం అర్చనీయమని తెలిపారు. ప్రతి ఉద్యోగస్తులతో మంచి మనస్తత్వంతో కలిగి పనులు చేసే విధంగా వారిని మున్సిపల్ ఆఫీసులో అందర్నీ పలకరిస్తూ పని మొదలు చేయండి తర్వాత మాట్లాడు కుందాం అని రీతిలో పనులు చేయడంలో ముందంజలో ఉన్నారని ఆయనకు అవార్డు దక్కడం శ్రీనివాస్ రెడ్డికి ఉత్తమ సేవలు అందించినందుకు గాను అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## అగ్నిప్రమాదంలో కిరాణా దుకాణం దగ్ధం బాధితుడికి అండగా పాఠశాల యాజమాన్యం

జగిత్యాల అర్బన్, జనవరి 26, (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా 2దీఎఖ అర్బన్ కాలనీలో శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో కమలాకర్ అనే వ్యక్తికి చెందిన కిరాణా దుకాణం పూర్తిగా కాలిపోయింది. అప్పులు చేసినడుపుతున్న ఈ దుకాణంలో సుమారు రూ. 5 లక్షల విలువైన ఆస్తి నష్టం సంభవించింది. ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితుడిని ఆదుకునేందుకు భారతి అప్పర్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం ముందుకొచ్చి రూ. 3,110/- ఆర్థిక సాయం అందజేసింది. స్కూల్ యాజమాన్యం కి స్థానికులు అభినందనలు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS

## తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కరీంనగర్ టౌన్, జనవరి 26 (తెలంగాణ పత్రిక)

మానకొండూర్ తహశీల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నాయబ్ తహశీల్దార్ సమ్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



మేడిపల్లి తెలంగాణ పత్రిక జనవరి 26

మేడిపల్లి మండల కేంద్రం లోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎదలాపురం దయాకర్ మువ్వన్నెల జెండా ఎగరవేశారు భారత్ మాతాకీ జై, భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ నిన్ను నన్ను కన్నతల్లి భరతమాత ఒక్కటే నువ్వు నేను బ్రతుకుతున్న భరతభూమి ఒక్కటే అని అన్నారు భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించినటువంటి రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎదలాపురం దయాకర్,ఉపాధ్యక్షులు ఆంజనేయులు,ప్రవీణ్ రావు,గౌరవ అధ్యక్షులు లక్ష్మీపతి,రఫీ ప్రధాన కార్యదర్శి ప్రేమ్, సహాయ కార్యదర్శి రహీం, కోశాధికారి అశోక్, కార్యవర్గ సభ్యులు వజ్ర లింగం, గంగనర్సయ్య, రమేష్, అనిల్ చిరంజీవి, ప్రకాష్, వేణు, సాయి కుమార్ మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిల్ దాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, మేడిపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రలో చదువుతున్న చిన్నరులకు కుర్చీలు పంపిణీ

– కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వాలోజు ప్రసాద్



మాడుగులపల్లి ప్రతినిధి//జనవరి 26:(తెలంగాణ పత్రిక):–

నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం చిరుమర్తి గ్రామంలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిరుమర్తి గ్రామ అంగన్వాడి కేంద్రం 1, 2అంగన్వాడి కేంద్రలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం పిల్లలకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లోజు ప్రసాద్ అంగన్వాడీలో చదువుకునే విద్యార్థులకు కుర్చీలు బహుకరించడం జరిగినది. జాతీయ జండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యా సక్రమమైన మార్గంలో నడిపిన నడిపిస్తున్న వాళ్లన పిల్లల్ని తల్లిదండ్రులు ప్రతిఒక్కరు అంగన్వాడి స్కూల్ లకు పంపించి మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని అన్నారు. పిల్లల్ని సక్రమమైన మార్గంలో నడుచుకునే విధంగా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయూరాలు జోతి, రుద్రమ గ్రామ సర్పంచ్ కార్యదర్శి స్వామి వార్డ్ సభ్యులు చిన్నరుల తల్లీదండ్రులు గ్రామస్తులు నామ సుందర్, నాగుల్ పాషా, నామ చిన్న వెంకన్న, సత్యనారాయణ, తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీ విస్తరణ వద్దంటున్న మండల ప్రజలు

కామారెడ్డి, జనవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాలుష్యాన్ని వెదజల్లి ఈ ప్రాంతాన్నంత ఎడారిగా మార్చేఫార్మా పరిశ్రమ ఏర్పాటు కాబోతుందనే విషయం తెలిసిన వెంటనే వ్యతిరేకంగా స్వరం పెంచి, పోరు మొదలుపెట్టిన వారు గ్రామాల వారీగా బంద్ కు కాల్ ఫర్ చేశారు. దీనికి ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అందరూ అనుకున్నట్టుగానే బంద్ విజయవంతం కావడం, పబ్లిక్ హియరింగ్ కార్యక్రమం కూడా గ్రాండ్ సక్సెస్ అయింది. మాట్లాడిన ప్రతి ఒక్కరూ కామారెడ్డి జిల్లా భిక్కనూరు పట్టణ శివారులో ఫ్యూజన్ హెల్త్ కేర్ ఫార్మా కంపెనీ విస్తరణ కు అనుమతులు ఇవ్వొద్దని ముక్తకంఠంతో వ్యతిరేకించిన విషయం విధితమే. ఆనాడు స్టేజ్ పై మాట్లాడిన వారితో పాటు, కార్యక్రమానికి పెద్ద మొత్తంలో హాజరైన వారు వారం రోజుల తర్వాత కొందరు సైడయ్యారన్న ప్రచారం జరిగింది. మొదట్లో పట్టణ స్థాయి జేఏసీ ఆ తరువాత మండల స్థాయి జేఏసీని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలని అఖిలపక్షం నాయకులు నిర్ణయించుకున్నారు. ఆ ప్రకారం అడుగులు వేస్తున్న క్రమంలో జేఏసీ చైర్మన్ పదవి పై కన్నేసిన కొందరు, అంతర్గతంగా మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు. పార్టీలకతీతంగా అందరికీ అందుబాటులో ఉండి ఫుల్ టైం సమయం కేటాయించే సమర్ధుడు ఎవరున్నారన్న కోణంలో కూడా ఆలోచన చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంలోనే కొందరు నేనంటే నేను జేఏసీ చైర్మన్ రేసులో ఉండడం, ఒకరి పేరు ప్రస్తావిస్తే, మరొకరికి కోపాలు రావడం వలన, ఇదంతా మాకెందుకు అన్న భావనతో సైడ్ అయ్యారన్న ప్రచారం జరిగింది. పార్టీలకతీతంగా జేఏసీ ఏర్పాటుచేసి, ప్రస్తుతం ఉన్న ఫార్మా కంపెనీలతోపాటు, కొత్తగా రాబోతున్న కంపెనీలకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని ముందుకు వచ్చినవారు, ఆదిశగా అడుగులు వేయకపోగా సైలెంట్ ఎందుకయ్యారన్నది అంతుచిక్కని ప్రశ్నప్రజల పక్షాన నిలబడి ఫార్మా కంపెనీలకు వ్యతిరేక.

# కేంద్ర బడ్జెట్లో ఓబీసీలకు అధిక నిధులు కేటాయించాలి

– 28 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి లేఖ రాసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 26:(తెలంగాణ పత్రిక):–

జనవరి 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా బీసీలకు అధిక నిధులు కేటాయించాలని కోరుతూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ముందు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల బడ్జెట్లో ఓబీసీలకు బిక్ష మేసినట్లు అరకొర నిధులు కేటాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పన్నుల రూపంలో కోట్ల రూపాయలు ఓబీసీల దగ్గర వసూలు చేస్తూ పెట్టుబడి దారులకు పారిశ్రామిక వేత్తలకు అనిల్ అంబానీ,ఆదాని వంటి కార్పొరేట్లకు కు మాసొమ్ము అంతా దోచి పెడుతున్నారు అని అన్నారు. ఓబీసీ ప్రధానిగా ఉన్న ఓబీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, ఎర్రబెల్లి దుర్గయ్య, లక్ష్మణ్, వర్షిత్, చరణ్, హేమంత్, జస్వంత్, శివ మనీ, సాయి శివమణి, పవన్ శివకుమార్, శ్రీ సాయి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మేడారం మహాజాతరలో జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క

తెలంగాణ పత్రిక ప్రతినిధి

28 నుండి 31 వరకు జరగనున్న వనదేవతల జాతర భక్తులు క్షేమంగా వచ్చి క్షేమంగా వెళ్లే విధంగా జాగ్రత్తలు పాటించండి ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాహనాలు నడపాలి, దయచేసి ఓవర్టేక్ చేయొద్దు గద్దెలను ముట్టుకునేందుకు గ్రిల్స్ ఎక్కడం లాంటి సాహసాలు చేయకండి భక్తులు ఎవరికి వారు స్వీయనియంత్రణ, స్వీయ క్రమశిక్షణ పాటించండి– మంత్రి సీతక్క



## దేశం మొత్తం బీజేపీ అధికారంలోకి వచ్చినా తెలంగాణలో మాత్రం ఎప్పటికీ రాదు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నిజామాబాద్ లో అరవింద్ మళ్లీ గెలవడు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ దే హవా మా ప్రభుత్వ హయంలో చేసిన పనులను కాంగ్రెస్, బీజేపీ వాళ్లు ప్రారంభిస్తున్నారు. సుదర్శన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, అరవింద్ అందరూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు .ఎక్కడికెళ్లినా మళ్ళీ కెసిఆర్ సారే రావాలి అంటున్నారు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



# రానున్న రోజుల్లో మరిన్ని సిగ్నల్‌లను పెంచేందుకు కృషి





– ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకే సిగ్నల్ వ్యవస్థ..
– పెద్దపల్లి ,సుల్తానాబాద్ లో ట్రాఫిక్ లైట్లు ప్రారంభించిన.
– ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రతినిధి, జనవరి 26 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కూనారం రోడ్డు చౌరస్తా వద్ద ౼5 లక్షలతో పాటు సుల్తానాబాద్ పూసాల రోడ్డు చౌరస్తాలలో నూతనంగా 5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిగ్నల్ వ్యవస్థనుఎమ్మెల్యే విజయ రమణ రావు పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ పోలీస్ శాఖ అధికారులు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ. నిత్యం వాహనాలు పెరుగుతున్నాయని తద్వారా ట్రాఫిక్ అధికంగా పెరుగు తుందని ట్రాఫిక్ వ్యవస్థతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా ప్రమాదాలను నివారించేందుకు సిగ్నల్ లైట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిత్యం అభివృద్ధి చెందుతున్న పట్టణాలు పెద్దపల్లి, సుల్తానాబాద్ లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుండి గట్టేపల్లి రోడ్డు వరకు నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డులో త్వరలోనే అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సిగ్నల్ వ్యవస్థను ప్రారంభిస్తామని అన్నారు. ఎంపీడీవో కార్యాలయం సమీపన 50 లక్షలతో నిర్మాణం చేపడుతున్న ఐలాండ్ వద్ద సైతం ట్రాఫిక్ సిగ్నల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.



రహదారులు విశాలంగా విస్తరించి రాకపోకలు అనేకంగా సాగుతున్నాయని తద్వారా విపరీతమైన రద్దీ పెరుగుతోందని దానికి అనుగుణంగా ట్రాఫిక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తే ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప మరియు మినుపాల ప్రకాష్ రావు, సిఐలు సుబ్బారెడ్డి, అనిల్, మున్సిపల్ కమిషనర్లు ఆకుల తిరుపతి, తిప్పరాజు రమేష్ మరియు సర్కిల్ పరిధిలోని ట్రాఫిక్, సివిల్ సీఐ లు,ఎస్ఐ లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## తిరుమలకుంటలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన నూతన సర్పంచ్ కొరసా రాజేష్

అశ్వరావుపేట ఆర్సీ, జనవరి 26, తెలంగాణ పత్రిక.



దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలకుంట గ్రామ పరిధిలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ కొరస రాజేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా సాగింది. గత రెండు సంవత్సరాలుగా గ్రామ సెక్రటరీ ఆధ్వర్యంలో మాత్రమే నిర్వహించబడుతున్న గణతంత్ర వేడుకల ను ఈసారి ప్రజాప్రతినిధి స్వయంగా నిర్వహించడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి నినాదాలతో వేడుకల ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమాలు అందరి మన్ననలు పొందగా, గ్రామాభివృద్ధికి నూతన సర్పంచ్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో వైఎస్ సర్పంచ్ మరియు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణానికి 6 ఫ్రీజర్లు అందజేత

- మాజీ డిప్యూటీ స్పీకర్
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి.




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 26 జనవరి

మెదక్ పట్టణ ప్రజల సౌకర్యార్థం కోసం మాజీమంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారి సహకారంతో ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్లు 6 ఫ్రీజర్ లను అందజేశారు. ఇందులో ముస్లిం మైనార్టీలకు 2, క్రిస్టియన్లకు 1, పట్టణం లోని ఇతర కులస్తులందరికీ 3 ఫ్రీజర్లను అంద చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. గతంలో ఎమ్మెల్యే ఉన్నప్పుడు మెదక్ మున్సిపల్ కు ఒక వైకుంఠ రథం,రెండు ఫ్రీజర్లు అందజేశానని గుర్తు చేశారు. ఫ్రీజర్ లు చెడిపోవడంతో మరమ్మతుకు నోచుకోక మూలన పడ్డాయి అన్నారు. ఫలితంగా మెదక్ పట్టణంలో ఎవరైనా చనిపోతే ఫ్రీజర్ దొరకని పరిస్థితి నెలకొందనీ చెప్పారు. పట్టణంలో ఫ్రీజర్లు దొరికాక ప్రజల ఇబ్బందుల ను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, తన్నీరు హరీష్ రావు గారి దృష్టికి తీసుక వెళ్లినట్లు చెప్పారు. వెంటనే స్పందించిన ఆయన మెదక్ పట్టణానికి 6 ఫ్రీజర్లు మంజూరు చేశారాని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఎవరైనా సరే అవసరం ఉన్నవాళ్లు ఫ్రీజర్లు తీసుకువెళ్లి వినియోగించుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఈ పంపిణి ఎన్నికల ప్రయోజనం కోసం కాదు. ప్రజల ఇబ్బందులను గుర్తించి పంపిణి చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మండలాల వారిగా కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు గారికి మాజీ ఎమ్మెల్సీ వారు హుస్సేన్ గారికి పద్మ దేవేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లు వంజరి. జయరాజ్, సోహెల్,ఆర్కే శ్రీనివాస్,జ్యోతి కృష్ణ,నాయకులు సురేందర్ గౌడ్,జుబెర్ అహ్మద్, ఫాజిల్, షాకీర్,సాదిక్,సునీల్, సంతోష్,ఇమాదాడ్, ఇస్మాయిల్, శ్రీనివాస్,ఓమర్ ఫరూక్,మధు, అమీర్,కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీవో గా ప్రవీణ్ కుమార్ (దోమకొండ)ఎంపిక




కామారెడ్డి, జనవరి 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ కు ఉత్తమ అవార్డుకు సోమవారం ఎంపికైనారు. కామారెడ్డి జిల్లా అదరపు (రెవెన్యూ) కలెక్టర్ విక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. దోమకొండ మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డు వరించింది. దీనిపై మండల ప్రజలు ఆయనను అభినంది ంచారు.

## కెనరా బ్యాంక్ మేనేజర్ కు "ఉత్తమ ఉద్యోగి"అవార్డు

- భిక్కనూర్ కెనరా బ్యాంక్ మేనేజర్ రవికుమార్

భిక్కనూరు,జనవరి 26 ( తెలంగాణ పత్రిక మండల రిపోర్టర్ )



భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రవి కుమార్ కి "ఉత్తమ ఉద్యోగి" అవార్డు లభించింది. జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగ ఈ అవార్డును ప్రదానం చేశారు,గ్రామీణ ప్రాంతంలో బ్యాంకింగ్ సేవలు,కస్టమర్ సంతృప్తి,ఆర్థిక సాక్షరతా, మహిళా సంఘలకు రుణాలు మంజూరులో జిల్లాలో ప్రథమంగా నిలిచారు, ఈ క్రమంలో అత్యుత్తమ సేవలకు ఈగుర్తింపు లభించింది,రవి కుమార్ భిక్కనూరు బ్రాంచ్లో విధులు నిర్వహిస్తున్నారు రైతులు,చిన్న వ్యాపారులకు సులభమైన రుణాలు,డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందించారు.గ్రామంలో ఆర్థిక సాక్షరతా కార్యక్రమాలు, మహిళా స్వయం సహాయక బృందాలకు శిక్షణలు నిర్వహించారు. గ్రామంలో బ్యాంక్ మేనేజర్ పాత్ర.. కీలకమైనది గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంక్ మేనేజర్ పాత్ర అత్యంత కీలకం. రైతులకు పంట రుణాలు, పశుసంపద రుణాలు అందించడం,డిజిటల్ లావాదేవీలు నేర్పించడం,పెన్షన్లు, స్కాలర్షిప్లు సరళంగా పంపడం వంటి సేవలు అందిస్తారు. భిక్కనూరులో రవి కుమార్ ఇలాంటి సేవలతో గ్రామ ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డారు.అవార్డు అందుకున్న తర్వాత మాట్లాడిన మేనేజర్ రవి, "ఇది నా వ్యక్తిగత విజయం కాదు, భిక్కనూరు గ్రామవాసుల సహకారం, గ్రామంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలు సులభంగా అందించడమే నా లక్ష్యం. రైతులు,మహిళలు, యువకులకు ఆర్థిక సాక్షరత పెంచడంలో బ్యాంక్ మేనేజర్ పాత్ర చాలా ముఖ్యం" అని అన్నారు.గ్రామ సంఘల అధ్యక్షులు మాట్లాడుతు"రవి కుమార్ గారి సేవలతో భిక్కనూరు గ్రామం ఆర్థికంగా బలపడింది.ఇలాంటి ఉద్యోగులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారం" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామవాసులు రవికుమార్ గారిని అభినందించారు.

## కెరూర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా జరిగాయి

సంగారెడ్డి జనవరి 26 (తెలంగాణ పత్రిక) న్యూస్





వట్టిపల్లి మండలం కెరూరు గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ పెద్దపట్ల సాయి కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు మరియు జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు కవితలు ప్రసంగాలు ముత్యాలు నాటికలతో దేశభక్తి భావాన్ని చాటి చెప్పారు చిన్నారుల సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకోగా పాఠశాల ప్రాంగణంలో దేశభక్తి నినాదాలతో. సర్పంచ్ సాయి కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ, కె కెరూరు గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నానని ఎన్ని విధాలైనా నా యొక్క శాయశక్తులు విడిపించిన గ్రామానికి అనేక మనసు పనులు చేయాలని నా యొక్క కోరికను ఒకటి ఒకటిగా నెరవేరుస్తున్నాను ఇలాంటి అప్పుడు గ్రామంలో మూడు బోర్లను వేయించడం జరిగినది పేదవారి కోసం బోర్లు వేయించడం, త్రాగునీటి కోసం ప్రజలకు మేలు చేయాలి కానీ చేయకూడదు అని సంకల్పంతో కేరూరు గ్రామానికి సిసి రోడ్లు గాని ఇతర సౌకర్యాలు తప్పకుండా కల్పిస్తానని వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా జెండా అనంతరం స్కూల్ ప్రాంగణంలో మాట్లాడుతూ, పేద పిల్లలకు ప్లేట్లు పంచడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు వారికి తగిన సౌకర్యాలు కల్పించేందుకు స్కూలుకు శాంక్షన్ అయినటువంటి ప్రహరీ గోడను కూడా కట్టించి పిల్లలకు ఆడక్కునేం దుకు వాటా స్థలాన్ని కేటాయించి విద్యార్థి ఏంది అనే విధంగా విద్యార్థి దశలో నేను కష్టపడ్డట్లు ఇప్పుడున్న విద్యార్థులు కష్టపడకూడదని సంకల్పంతో రాజకీయా ల్లోకి వచ్చానని ఆయన తెలియజేశారు. ప్రతి పౌరుడు చదువుకొని ముందుకు రావాలి అని నా సంకల్పం. ఇలాంటి అప్పుడు గ్రామ పెద్దలందరూ కూడా సహకరించి పనులు అయ్యేలా చూసుకోవాలని ఆయన తెలియజేశారు.

## ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో రైతుల పాత్ర మరవలేనిది

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ పత్రిక జనవరి 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో రైతన్నల పాత్ర మరవలేనిదని, గత ప్రభుత్వ అరాచక పాలనను కరడుకట్టిన వీర సైనికుల్లా ఎండగడుతూ గౌరవ ముఖ్యమంత్రి నాయకత్వంలో ఏర్పడిన ఈ ప్రజాప్రభుత్వంలో రావడంలో కీలకపాత్ర పోషించారని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అధ్యక్షతన నిర్వహించిన రైతులకు 50% సబ్సిడీతో వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. రైతుల కష్టాలు ప్రత్యక్షంగా చూసిన ఒక రైతు బిడ్డ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు సహచర మంత్రులమందరు కూడా రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సంకల్పించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వారి ఆశయాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తున్నానమని, అందులో భాగమే రైతన్నలకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు 50% సబ్సిడీతో ఈ ప్రభుత్వం అందిస్తుందన్నారు. మొదటి విడతగా మహబూబాబాద్ జిల్లాకు సుమారు రూ 3 కోట్ల 16 లక్షలు సబ్సిడీ కింద ఇవ్వడం జరిగిందని మంత్రి గారు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా వందల కోట్లతో సబ్సిడీ ఇవ్వడానికి ఈ ప్రజా ప్రభుత్వం ఏమాత్రం వెనక అడుగువేయదన్నారు. ముఖ్యంగా గత పదేళ్ల రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వాటికి స్వస్తి పలుకుతూ రైతును రాజు చేయడమే ధ్యేయంగా అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో ఉన్న ధరణి బంగాళాఖాతంలో వేసి రైతులకు చుట్టంలా ఉండే భూ భారతి అనే గొప్ప చట్టాన్ని తెచ్చామని పేర్కొన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయలు అదనంగా ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి తొమ్మిది నెలల్లోనే రూ. 2లక్షల రుణమాఫీ చేశామని, రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ.12 వేల రూపాయల చొప్పున అందిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వానికి ఎవరిపైనా వ్యక్తిగత భేషజాలు లేవని, కక్ష సాధింపు లేదన్నారు. ఉన్నదల్లా ఒక్కటే పేదవారికి అన్ని సంక్షేమ పథకాలు అందాలి. రాష్ట్ర సుభిక్షంగా, ప్రజలు చల్లగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నాం మని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, అర్హులైన పేదలందరికీ తప్పకుండా ఇళ్ల మంజూరు చేస్తామన్నారు. ఇళ్ల స్థలాలు లేని పట్టణ పేదలకు ఎక్కడైతే ఇల్లు కట్టడానికి యోగ్యమైన ప్రభుత్వ భూమి ఉందో తప్పకుండా నిరుపేదలను గుర్తించి వారికి అందించాలని అధికారులను మంత్రి పొంగులేటి ఆదేశించారు. పదేండ్లపాలించిన పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలతో మారువేషంలో వస్తున్నారు. వారిని తప్పకుండా నిలదీయాలని మంత్రి అన్నారు. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పలపరిచిన అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు

వేములవాడ, జనవరి,26, తెలంగాణ పత్రిక.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వేములవాడ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తొగరి కరుణాకర్ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ రచించిన రాజ్యాంగం అవతరణ సందర్భంగా యావత్ భారత ప్రజలు గణతంత్ర వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బొప్ప బిక్షపతి, గొల్లపల్లి వేణు, అవదూత శ్రీధర్, బిక్షపతి, మోటం సంజీవ్, వెంకటస్వామి, షబ్బీర్, రఫీక్, కొప్పుల ప్రసాద్, చిర్రం ప్రసాద్, చింతల శ్రీనివాస్, కొమురవెల్లి మునిష్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– అంబేద్కర్ నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 26,(తెలంగాణ పత్రిక)





శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. దేశభక్తి, రాజ్యాంగ విలువలు ప్రతిబింబించేలా ఈ వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమానికి మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సీఐ శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమై, దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగ రూపకల్పనకు కృషి చేసిన మహానుభావులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిందని అన్నారు. గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను గుర్తుచేసే గొప్ప సందర్భమని తెలిపారు. ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ఇటువంటి సహాయం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి పిల్లవాడు చదువులో ముందుకు సాగేందుకు సమాజం సహకరించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశవ్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే అసోసియేషన్ లక్ష్యమని తెలిపారు. సామాజిక సమానత్వం, విద్య, అవగాహన పెంపొందించేందుకు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, గోపాల్, జగదీశ్వర్, రఘునందన్ రావు, యాదగిరి, వినోద్, బాబి, చిన్న యాదగిరి, పెద్ద యాదగిరి, సన్నీ, ఆనంద్ పాల్, రిపోర్టర్ అశోక్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. మొత్తంగా అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి, సామాజిక సేవ, విద్యా ప్రోత్సాహం అనే సందేశాలతో ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి..

# కొత్తపల్లి పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేసిన ఈనాడు సాయిలు.**

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 26.





నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ పుప్పల గంగారం సహకార సంఘ కార్యాలయంలో కార్యదర్శి కమలేష్ అంగన్వాడీ కార్యాలయంలో శ్రీఅంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి సావిత్రి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయు డు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని జాతీయ జెండా పథకాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆవిష్కరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో వివిధ రకాల ఆటలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహు మతులను ప్రదానం చేయుటకు దాతగా ఈనాడు సాయిలు ముందుకు వచ్చి 13వేల రూపాయల ఖర్చుతో కూడిన ప్లేట్స్ గ్లాసులు టిఫిన్ బాక్సులు వివిధ రకాల బహుమతులను ఈనాడు సాయిలు అందజేశారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పలువురు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివి పూర్వ విద్యార్థులు ఉన్నతమైన పదవులను అను భవిస్తూ వివిధ శాఖలలో ఉద్యోగాలు సాధించార న్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు నేర్పిన పాటలను శ్రద్ధగా విని ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదిస్తూ తల్లిదండ్రుల కోరికలను నెరవేర్చే విధంగా విద్యార్థులు చదువును అభ్యసించాలన్నారు. గణతంత్ర వేడుకల పురస్కరించుకొని క్రీడా పోటీల్లో పాల్గొన్న గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈనాడు సాయిలు బహుమతులను అందజేసుటకు ముందుకు వచ్చి గెలుపొందిన వారికి ఆయన చేతుల మీదుగా స్థానిక సర్పంచ్ స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుప్పల గంగారం దేవుని గుట్ట తండా సర్పంచ్ కోర్ర రవి నాయక్ ఉప సర్పంచ్ కమ్లిబాయి వార్డ్ మెంబర్లు కోటగిరి సతీష్ పులిచెర్ల అప్పిరెడ్డి నాగరాజు లక్ష్మీ చంద్రకళ పార్వతీ వివిధ కుల సంఘాల అధ్యక్షులు గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పెద్దలు నిజామాబాద్ జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు సీతారాం నాయక్ మండల అధ్యక్షులు వాడిత్య తారా సింగ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ క్యాంపస్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కామారెడ్డి ,జనవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా బేసిక్ వద్దగల సౌత్ క్యాంపస్ లో ప్రిన్సిపల్ జెండావిష్కరణ చేసి వేడుకలు నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. భారత దేశం స్వాతంత్ర్యం సాధించాక పరిపాలనను నిర్వహి చడానికి అవసరమైన రాజ్యాంగాన్ని రాయడానికి డా.బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రచన కమిటీ ని వేశారన్నారు. అంబేద్కర్ అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఈ దేశ రాజ్యాంగానికి రూపు రేఖలు తీర్చి దిద్ది జనవరి 26,1950 న దేశానికి అంకితం ఇచ్చారన్నారు. ఈ రాజ్యాంగం ప్రజలకోసం ప్రజలే ఇచ్చుకున్నారని ప్రవేశికలో పేర్కొన్నారని ఆయన గుర్తు చేసారు. ఆ రాజ్యాంగ విలువలను హక్కులను కాపాడుకుంటూ దేశ అభివృద్ధికి విద్యార్థులు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఉన్నత చదువులు చదివి దేశ ఆర్థిక రంగానికి ఊతం ఇవ్వాలని అన్నారు. మనదేశం పేద దేశం స్థాయి నుంచి అభివృద్ధి చెందిన దేశాల స్థాయికి చేరుకుందని అన్నారు. ఇంకా అభివృద్ధి చెందాలని అందుకు రేపటి భావితరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లు డా.సునీత ,డా.యాలాద్రి, ఏపీఆర్ఓడా.సరిత పిట్ల, ఎన్ఎస్ఎస్ అధికారి డా.అంజయ్య బందెల, అధ్యాపకులు డా.మోహన్ బాబు, డా.నాగరాజు ,డా.ం. నారాయణ, డా.నిరంజన్ శర్మ,డా.రమాదేవి,డా.నర్సయ్య, శ్రీకాంత్, దిలీప్, డా.ఇంద్రకరణ్, డా.సునీల్, డా.విజయ్, డా.పోతన్న,డా.సంతోష్ గౌడ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం




తెలంగాణ పత్రిక జనవరి 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

మామిల్లగూడెం: శ్రీ చైతన్య స్కూల్ మామిల్లగూడెం బ్రాంచ్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, రాజ్యాంగ విలువలు, దేశ పౌరుల బాధ్యతల గురించి ఉపాధ్యా యులు విద్యార్థులకు సులభంగా, స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, డీన్ ఉమా, ప్రైమరీ ఇన్‌చార్జ్ రేణుక, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ గీతతో పాటు ఉపాధ్యా య బృందం, విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు. వేడుకలు దేశభక్తి వాతావరణం లో విజయవంతంగా ముగిశాయి.



# సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా 108 హనుమాన్ చాలీసా పఠన కార్యక్రమం

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె**



తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 26

దమ్మపేట మండల కేంద్రంలో సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా బృందం ఆధ్వర్యంలో 108 హనుమాన్ చాలీసా పఠన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరయ్యారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా పఠనంలో పాల్గొని భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యమత్యాన్ని పెంపొందుతున్నారు సంతాన వేణుగోపాల స్వామి, హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు చిన్నశెట్టి యుగంధర పగడాల రాంబాబు ఆలయ కమిటీ సభ్యులు హనుమాన్ చాలీసా బృంద సభ్యులు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 51 వ డివిజన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం

తెలంగాణ పత్రిక జనవరి 26 ఉమ్మడి కంభం జిల్లా బ్యూరో



77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక 51వ డివిజన్ లో కార్పొరేటర్ శీలంశెట్టి రమవీరభద్రం డివిజన్ పరిధిలో జాతీయ జెండాలను ఆవిష్కరించటం జరిగింది. అనంతరం జాతీయ గీతంను ఆలపించటం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రముఖులు డొంగరి రాములు, ఇంజం నర్సిరెడ్డి , వసంత, కృష్ణ, పద్మ, సాయి, ప్రసాద్ మరియు స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేయడమే కాకుండా గణతంత్ర దినోత్సవం యొక్క ప్రతిష్టను వైభవాన్ని మనదేశ గొప్పతనాన్ని గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను శీలంశెట్టి వీరభద్రం తెలియచేయడం జరిగింది..

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా శంషుద్దీన్ పూర్ గ్రామంలో




తెలంగాణ పత్రిక జనవరి26 న్యూస్

గణతంత్ర దినోత్సవ వేడుకను పురస్కరించుకొని శంషుద్దీన్ పూర్ గ్రామంలో ఘనంగా జండా వందన కార్యక్రమం, అనేక సంస్కృతిక కార్యక్రమాలు జరపడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల నరేష్ కుమార్ గారు77వ గణతంత్రం దినోత్సవ వేడుక గురించి మాట్లాడుతూ ప్రపంచంలో దూడమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, భారత రాజ్యాంగం గురించి అనేక విషయాలు తెలియజేయడం జరిగింది. మరియు దేశభక్తుల గురించి ఆ మహనీయుల గురించి త్యాగాల గురించి మరియు దేశ సైనికుల గురించి ఇలా అనేక మంచి విషయాలను ఈ గణతంత్ర వేడుకలలో తన సందేశాన్ని గ్రామ ప్రజలందరికి తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి, వాడు మెంబరులు, గ్రామ పెద్దలు యువకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# 16వ వార్డులో ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి

**- తప్పుడు ఆరోపణలు చేసేవారికి ఇదే నా హెచ్చరిక డాక్టర్ సురంజన్**

హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ఖచ్చితంగా పోటీ చేస్తున్నానని డాక్టర్ సురంజన్ స్పష్టం చేశారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారికి ఇదే తన హెచ్చరిక అని ఆయన గట్టిగా హెచ్చరించారు.జమ్మికుంట అభివృద్ధే తన ధ్యేయం, లక్ష్యం అని పేర్కొన్న డాక్టర్ సురంజన్, నన్ను నమ్ముకున్న ప్రజలకు నా వంతు సహాయం ఎప్పటికీ ఉంటుందని, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చాయని వెల్లడించారు. వైద్య వృత్తి ద్వారా ఇప్పటివరకు అనేక మంది నిరుపేదలకు సేవలందించిన తాను, ఇకపై అభివృద్ధి దిశగా రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నానని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్ నేతృత్వంలో పనిచేయడమే తన ధ్యేయమని, పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ భావనలే తనకు మార్గదర్శకమని డాక్టర్ సురంజన్ అన్నారు.16వ వార్డులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు పొనగంటి మల్లయ్య,సతీష్ రెడ్డి, దేశిని కోటి, వాసాల రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్ల డివిజన్ పరిధిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- పల్లపు సురేందర్ నేతృత్వంలో పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ ముఖ్య అతిథిగా ఎంబీసీ చైర్మన్ జరిపేటి జైపాల్**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం జనవరి 26 (తెలంగాణ పత్రిక)





శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్ హాజరై వేడుకలకు శోభాయమానంగా నిలిచారు. ఈ సందర్భంగా పల్లపు సురేందర్ నల్లగండ్ల డివిజన్ పరిధిలోని నల్లగండ్ల మండల పరిషత్ పాఠశాల, కేశవ్ నగర్, గౌలిదొడ్డి, ఎన్టీఆర్ నగర్, గోపనపల్లి తండా, గోపనపల్లి తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తు భారత నిర్మాణానికి బాటలు వేయవచ్చని, విద్యే సమాజ అభివృద్ధికి మూలాధారమని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. పల్లపు సురేందర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిన మహత్తర గ్రంథమని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే నిజమైన గణతంత్ర దినోత్సవ ఆత్మస్వరూపమని ఆయన అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎందరో మహానుభావులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకువెళ్లడమే గణతంత్ర దినోత్సవానికి ఇచ్చే నిజమైన గౌరవమని ఆయన స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో రాజు నాయక్, హనుమంతు, ఈ. రాజు, సత్తి, శ్రీకాంత్, రవి, ఎం. రాజు, రవీందర్, కిరణ్, నవీన్, సందీప్,మహేష్, వంశీ, శ్రీను, దుర్గా ప్రసాద్, శ్రీరామ్, సాయి, మల్లికార్జున, క్రాంతి, పవన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నల్లగండ్ల యూత్, గోపనపల్లి యూత్, కేశవ్ నగర్ యూత్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. మొత్తంగా నల్లగండ్ల డివిజన్ పరిధిలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం అనే సందేశాలను ప్రజల్లో బలంగా నాటాయి.

# గ్రామ గ్రామాన ఘనంగా సాగిన గణతంత్ర వేడుకలు..





వీణవంక ప్రతినిధి, జనవరి 26( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు 26 గ్రామాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జనగణమన గీతాల పని చేస్తూ, స్వీట్లు పంచుకొని ఘనంగా జరుపుకున్నారు.మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజమల్లు , ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్, వీణవంక రైతు వేదికలో ఎ వో గణేష్, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆవుల తిరుపతి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రాజిరెడ్డి, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్,మండలం విద్య వనరుల కేంద్రంలో ఎంఈఓ శోభారాణి,కేజీబీవీ పాఠశాలలో ఎస్ ఓ సునీత, వీణవంక పశువైద్యశాలలో డాక్టర్ శ్రీకాంత్,వీణవంక జడ్.పి.హెచ్.ఎస్ లో హెడ్మాస్టర్ అశోక్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ లో హెడ్మాస్టర్ సంతోష రాణి,వీణవంక గ్రామపంచాయతీలో,వీణవంక గ్రంథాలయంలో నూతన సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వీట్లు పంపిణీ చేసి,అనంతరం విద్యార్థులకు బుక్స్,పెన్నులు పంపించేశారు.అలాగే ప్రైవేట్ విద్యాసంస్థలలో, ప్రవేట్ యూనియన్ సంస్థలలో, కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి, జనగణమన గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

# నిమ్మలగూడెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 26( తెలంగాణ పత్రిక )



సుజాతనగర్ మండలం నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తూ, రాజ్యాంగ ఫలాలు కుల, మత, వర్ణ భేదాలకు అతీతంగా ప్రతి పౌరుడికి సమానంగా అందాలని అన్నారు. విద్యార్థులు పరిశుభ్రత, క్రమశిక్షణ అలవర్చుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. తొలుత డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు పద్యాలు, దేశభక్తి గీతాలు, ఇంగ్లీష్ పోయెమ్స్‌తో తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు తమ సొంత సౌజన్యంతో బహుమతులు అందజేశారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి టీచర్, గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొనడంతో కాళ్లు విరిగాయి



సంగారెడ్డి జనవరి 26 (తెలంగాణ పత్రిక).

సంగారెడ్డి పట్టణ పరిధిలోని పసల్వాది వద్ద ఏమన్నారు చౌరస్తా రోడ్డుపై సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్కాపూర్ గ్రామానికి చెందిన అప్పు, (35) అనే యువకుడు రెండు కాళ్లు విరిగాయి. గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక మిగతా విషయాలు తెలియవలసి ఉంది.

## కలెక్టర్ చే అవార్డు అందుకున్న మాదాపురం ఎంపీపీఎస్ హెడ్మాస్టర్ లలిత



దేవరుప్పుల, జనవరి 26 (తెలంగాణ పత్రిక):

మండలంలోని మాదాపురం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నల్ల లలిత సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జనగామ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన పాఠశాలగా, ఉత్తమ దిక్సూచి కార్యకలాపాల నిర్వహణకు గాను మాదాపురం ప్రాథమిక పాఠశాల ఎంపిక అయింది. ఈ నేపథ్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ పట్టణంలో కలెక్టర్ చేతుల మీదుగా ఆమె ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంజాల శ్రీధర్ మాట్లాడుతూ మాదాపురం పాఠశాలకు బదిలీపై వచ్చిన హెడ్మాస్టర్ నల్ల లలిత పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు, పాఠశాలలో పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు అనతి కాలంలోనే జిల్లాస్థాయిలో మంచి పేరు తీసుకుని రావడం ఆనందంగా ఉందన్నారు. ఆమె పాఠశాలకు చేసిన కృషి అభినందనీయమన్నారు. అంతేకాకుండా పాఠశాలకు అవార్డును తీసుకురావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ లలితకు గ్రామ ప్రజల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస

**- జమ్మికుంట మున్సిపల్ సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్..**



హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలో సానిటరీ ఇన్స్ పెక్టర్ గా పనిచేస్తున్న పి మహేష్ ఉత్తమ ఉద్యోగిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వార్డులలో ఉన్న చెత్తను తొలగించడంలో చెత్తను రెడ్యూస్ చేయడంలో ఆయన చేస్తున్న పలు కార్యక్రమాలకు అత్యున్నత పురస్కారం దక్కిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వార్డులలో మున్సిపల్ కార్మికులు చెత్తను సేకరించి ప్రజలు ఆరోగ్యాలను కాపాడెందుకు చేస్తున్న ముఖ్య వ్యక్తులలో మహేష్ ఒకరన్నారు. ఈ పురస్కారం మహేష్ కు అందడం హర్షనీయమని ఇలాంటి మరెన్నో పురస్కాలను అందుకోవాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని తిరిగి అందుకున్నారు. మహేష్ కు పురస్కారం అందడం పట్ల మున్సిపల్ కార్యాలయంలోని పలు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సానిటరీ ఇన్స్ పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## జనగామ జిపి కి భారత రాజ్యాంగం బహుకరణ



కామారెడ్డి, జనవరి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని జనగామ గ్రామ పంచాయతీకి భారత రాజ్యాంగాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ విలువలు, పౌరుల హక్కులు బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, ఉప సర్పంచ్ యం ఎన్ స్వామి, మాజీ వైఎస్ ఎంపిపి కప్పెర రవీందర్ రెడ్డి, వార్డు మెంబర్లు, యువకులు తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## సంగారెడ్డి ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల సేకటాల ప్రదర్శన







సంగారెడ్డి జనవరి 26 (తెలంగాణ పత్రిక)

సంగారెడ్డి పోలీస్ మైదానంలో 77వ రిపబ్లిక్ డే సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు తమ పథకాలను సేకటాల రూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నాయి. ఆ యొక్క శాఖలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, మరియు టీజీఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి, జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్, కలసి పర్యటించి చూశారు. అత్యుత్తమ శకటాలను అభినందించారు ఈ ప్రదర్శనలో ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రత్యేకంగా చూపించారు. ఒక్కొక్కరు ఒక రూపంలో చూపడం ప్రదర్శన ఆకట్టుకోవడం చాలా బాగుందని తెలియజేశారు. ఇలాంటి అప్పుడు అన్ని శాఖలు కలిసి శకటాలుగా పేర్చి లేదా రకాలైనటువంటి ప్రదర్శనలో ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రదర్శించినందుకు అంతా బాగుందని కలెక్టర్ తెలపడం జరిగినది. ఇలాంటి అప్పుడు ప్రభుత్వ శాఖలలో గిరిజనులతో కలిసి డాన్స్ చేయడం అందరినీ ఆకట్టుకుంది. లంబాడి గుసాడి డాన్సులు వాళ్లు చేస్తున్నటువంటి విన్యాసాలను చూసి నిర్మల రెడ్డి, మరియు కలెక్టర్ ప్రావీణ్య లంబాడీలతో చిందులేశారు. ఈ యొక్క డాన్స్ అందర్నీ ఆకట్టుకుంది.

## వీణవంక వన దేవతల మహా జాతరకు శరవేగంగా ముస్తాబవుతున్న ప్రాంగణాలు..

– పర్యవేక్షించిన యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి..



వీణవంక ప్రతినిధి, జనవరి 26 ( తెలంగాణ పత్రిక).


వీణవంకలో జరగనున్న మినీ మేడారం జాతర ఏర్పాట్లను సోమవారం యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయనందన్ రెడ్డి, పాడి రఘు రెడ్డి గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. అనంతరం యుఫ్ టీవీ సీఈవో మాట్లాడుతూ..50 సంవత్సరాల చరిత్ర కలిగిన వీణవంక మినీ మేడారం, వన జాతర ఉత్సవాలను మహా కుంభమేళా జరపాలని, ఏర్పాట్లను వేగంగా చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, వీణవంక గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలని, చుట్టుపక్క గ్రామాల ప్రజల సమన్వయంతో వాలంటరీల నియామకంతో వనదేవతల జాతరను విజయవంతం చేయాలని, సమ్మక్క సారలమ్మల ఆశీర్వాదంతో మండల ప్రజలు సంతోష సంబరాలతో ఉండాలన్నారు.

# దేవరుప్పులలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు











దేవరుప్పుల, జనవరి 26 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం ప్రజలు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్య దర్శులు, పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో హెడ్మాస్టర్లు, కరస్పాండెంట్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

**దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో..**

ముందుగా దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఊర సృజన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరి ంచారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్, కాని స్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

**దేవరుప్పుల ఎంపీడీవో కార్యాలయంలో..**

దేవరుప్పుల ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో మేనకా పౌడెల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీఓ, సూపరెం డెంట్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**దేవరుప్పుల తహసీల్ కార్యాలయంలో..**

దేవరుప్పుల తహసీల్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ అహమ్మద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**దేవరుప్పుల బిఆర్ఎస్ కార్యాలయంలో..**

దేవరుప్పుల మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ కార్యాలయంలో సోమవారం బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పళ్ళ సుందరరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా, పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు శ్రేణులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల నాయకులు వీరారెడ్డి దామోదర్ రెడ్డి, కొల్లూరు సోమయ్య, ధరావత్ రామ్ సింగ్, సుడిగెల హనుమంతు, కారు పోతుల బిక్షపతి, ఆలకుంట్ల యాదగిరి, పలు గ్రామాల ఇన్చార్జీలు, సోషల్ మీడియా నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మండల యూత్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..**

దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, మండల నాయకులు రెడ్డి రాజుల రమేష్, ఓడపల్లి రవీందర్, యువజన, సోషల్ మీడియా నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు, పలు గ్రామాల సర్పంచులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే జేబీపీ ధ్యేయం: యెర్రా కామేష్

– జేబీపీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం: జనవరి 26( తెలంగాణ పత్రిక)

భారత రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలు చేయడమే జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) లక్ష్యమని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కొత్తగూడెం పట్టణంలో జేబీపీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద, బస్టాండ్ సెంటర్, గాజులరాజంబస్తీ, మథురబస్తీ తదితర ప్రాంతాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యెర్రా కామేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలందరికీ ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు లభించాయని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించిన గొప్ప గ్రంథం భారత రాజ్యాంగమని పేర్కొన్నారు. భిన్న భాషలు, భిన్న సంస్కృతులు, భిన్న మతాలు ఉన్న భారతదేశాన్ని ఒకే త్రాటి పై నిలబెట్టిన శక్తి రాజ్యాంగమేనని అన్నారు. ప్రతి ఇంట్లో రాజ్యాంగం ఉండాలని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదివి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. జేబీపీ జిల్లా కార్యాలయం నుంచి పోస్ట్ ఆఫీస్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ చిత్రపటంతో, రాజ్యాంగ పీఠికతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, వినయ్, అల్లకొండ శరత్, రాజు, కిట్టు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "బాలయేసు" లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



దేవరుప్పుల, జనవరి 26 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 77వ గణతంత్ర వేడుకలు సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలో వివిధ అంశాలలో విద్యార్థులచే "చర్చా వేదికలు "నిర్వహించారు. 6వ తరగతి విద్యార్థినులచే 2025–26 సంవత్సరంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశ అభివృద్ధిపై చర్చా కార్యక్రమం, 7వ తరగతి విద్యార్థినులచే 2025–26 సంవత్సరంలో గ్రామీణాభివృద్ధిలో భారతదేశ అభివృద్ధిపై చర్చా కార్యక్రమం, 8వ తరగతి విద్యార్థినులచే 2025–56 సంవత్సరంలో క్రీడలు, ఆటలలో భారతదేశ అభివృద్ధి పై చర్చా కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా 9వ తరగతి విద్యార్థినులచే 2025–26 సంవత్సరంలో రాజకీయాలు, ఎన్నికలలో భారతదేశ అభివృద్ధి పై చర్చా కార్యక్రమం అతిథులను, ఆహుతులను ఎంతగానో అబ్బురపరిచాయి. సీనియర్ ఎన్సిసి విద్యార్థుల పాసింగ్ అవుట్ పెరేడ్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,ఎన్సిసి విద్యార్థులు పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకు న్నాయి. గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిధి గా దేవరుప్పుల మండల ఎంపీడీఓ మేనకా పౌడేల్ ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. ఎన్సిసి, విద్యార్థినీ విద్యార్థుల మార్చ్ పాస్ట్ గౌరవ వందనం స్వీకరించారు. ముఖ్య అతిధి మేనకా పౌడెల్ మాట్లాడుతూ "ఒకే దేశం మరియు మనమందరం ఒకటే" అని తెలియజేసారు. పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జేసురాజ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఎం.పీ. ఓ. వెంకటేష్, సూపరింటెండెంట్ పుష్పలత, ఏపీవో మోహన్, ఉపాధ్యాయులు మదన్ మోహన్, మహేష్, కృష్ణ, పాషా, అనిత, మాధవి, స్వాతి, విజయలక్ష్మి, ఉష శ్రీ పాల్గొన్నారు.

# మామిడాలపల్లిలో పదవ తరగతి విజేతలకు నగదు పారితోషికాలు

– చింతల కిరణ్ రెడ్డి– విష్ణు ప్రియ..



వీణవంక ప్రతినిధి, జనవరి 26 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ హైస్కూల్‌లో పదవ తరగతి 2024–2025 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు మొదటి ర్యాంకు సాధించిన జోగు శ్రీనిత్య కు రూ. 15000 , ద్వితీయ ర్యాంకు సాధించిన దరిపెల్లి శ్రీశాంత్ కు రూ.7500,ఈ ఇద్దరు విద్యార్థులకు మా కుమారుడు కోడలు చింతల కిరణ్ రెడ్డి–విష్ణుప్రియ(సింగాపూర్)లు చదువుల నిమిత్తం పారితోషికం పంపించిగా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా అట్టి పారితోషికాన్ని విద్యార్థులకు అందజేశారు. చింతల నిర్మల – శ్యామ్ సుందర్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ ఇలాంటి నగదు పారితోషికం ప్రతి సంవత్సరం ఇద్దరు విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చంద్రమౌళి, ఉపసర్పంచ్, మండల విద్యాధికారిణి శోభారాణి, ఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జహీరాబాద్ ప్రతినిధి జనవరి 26 (తెలంగాణ పత్రిక)**

భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జాతీయ జెండాను ఆవిష్కరించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు ఎన్నికల ఇంచార్జ్ దేవీప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మన దేశంలో కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ ఈ గణతంత్ర దినోత్సవం ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం, వారి సుదీర్ఘ పోరాటం ద్వారా వచ్చిన స్వాతంత్ర్య ఫలాలను పరిపాలనలో అమలు చేయాల్సిన బాధ్యతలు విధులను తెలిపే రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు ఈరోజు దిశానిర్దేశం చేయడానికి రచించిన రాజ్యాంగం అత్యంత విలువైనది ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగం మూలం మనదేశం భిన్నత్వంలో ఏకత్వం కలది వివిద వర్గాల వారు వారి విశ్వాసాలకు అనుగుణంగా భగవద్గీత ఖురాన్ బైబిల్ ను గౌరవిస్తారు కాని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు గౌరవించేది దేశ రాజ్యాంగాన్ని దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి అందరూ కృషి చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ మాజి ఆలయ చైర్మన్ నీల వెంకటేశం మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం



ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ మాజి డిఆర్యూసిసి మెంబర్ షేక్ ఫరీద్,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్ ఆర్ సుభాష్ పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల అనుషమ్మ, పద్మజ,గ్రామల మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు,మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చీకుర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జహీరాబాద్ ప్రతినిధి జనవరి 26 (తెలంగాణ పత్రిక)**

న్యాల్కల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకుర్తిలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగిందని హెచ్‌ఎం రేష్మ యాస్మిన్ అన్నారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు చేసి జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం విద్యార్థులు డాన్సులు ఆటలు పాటలతో గ్రామస్తులను మైమరి పించారు పాఠశాల ఎచ్ ఎం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులు మంచిది చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. అందుకు తగిన సహాయం చేస్తామని వారు అన్నారు. అనంతరం విద్యార్థులకు బహు మతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్ యాదవ్, ఉప సర్పంచ్ రుక్మిణి, సెక్రెటరీ మల్లికార్జున్,గ్రామ పెద్దలు అడవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,గోపాల్ రెడ్డి,సంగా రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి,ఉమేష్ ,




ఉపాధ్యాయులు స్వరూప రాణి, స్వామి,హంస, రాజేశ్వరీ, సుధాకర్, నవ ప్రసాద్, జావేద్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

**– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ, జనవరి,26, తెలంగాణ పత్రిక.**

పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..ఆదివారం వేములవాడ పట్టణంలోని శత్రజ్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం అంబేద్కర్ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు.. ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయి తెలిపారు.. ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలొ నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక



కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు.



# సదాశివపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన





**– చైర్మన్‌గా మునిపల్లి సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా చిరు**

**– పార్టీ కోసం కష్టపడ్డవారికే అవకాశం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సదాశివపేట, జనవరి 26 (తెలంగాణ పత్రిక):**

సదాశివపేట మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థులను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆదివారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా మునిపల్లి సత్య నారాయణను, వైస్ చైర్మన్ అభ్యర్థిగా చిరును ఆయన ఎంపిక చేశారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేసిన వారికే ప్రాధాన్యం ఇస్తామని జగ్గారెడ్డి గతంలోనే స్పష్టం చేయగా, అదే విధానాన్ని ఇప్పుడు అమలు చేసినట్టు కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఈ క్రమంలోనే సదాశివపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతున్న మునిపల్లి సత్య నారాయణ ఓకు చైర్మన్ అభ్యర్థిగా అవకాశం దక్కింది. గతంలో చైర్మన్‌గా సేవలందించిన అనుభవం ఉండటంతో ఆయన ఎంపికపై పార్టీలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా, సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన చిరును వైస్ చైర్మన్ అభ్యర్థిగా ప్రకటిం చడం విశేషం. దీంతో పార్టీలోని సాధారణ కార్యకర్తలకు కూడా అవకాశాలు లభిస్తాయనే నమ్మకం బలపడింది. చిరు సోదరుడు అరుణ్ గతంలో సదాశివపేట మొదటి వార్డు నుంచి కౌన్సిలర్‌గా గెలుపొందిన విషయం తెలిసిందే. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా జగ్గారెడ్డి వెన్నంటి నిలిచి పనిచేసిన నేతలకు గుర్తింపు దక్కడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థుల ప్రకటనతో సదాశివపేట మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు స్పష్టమయ్యాయి. ఇక అభ్యర్థులు తమ గెలుపే లక్ష్యంగా ముందస్తు వ్యూహాలతో ప్రచారానికి సిద్ధమవు తున్నారు.

## సంగారెడ్డి పరేడ్ గ్రౌండ్లో ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు



**సంగారెడ్డి జనవరి 26 (తెలంగాణ పత్రిక).**

సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ పరిధిలో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సోమవారము అందర్నీ ఆకట్టుకున్నాయి. భారత స్వతంత్రం, రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు తమ ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ ప్రావిణ్య ప్రత్యేక అభినందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులతో దేశభక్తిని, స్వతంత్ర స్ఫూర్తిని, స్వతంత్ర యోధులను స్మరించుకుని పాటలు పాడడం కూడా ఆకట్టుకున్నాయి, ఇలాంటి ప్రదర్శనలు అక్కడ వచ్చినటువంటి అందర్నీ స్ఫూర్తిని నింపింది. ప్రతి విద్యార్థిలో ఒక నైపుణ్యం కలిగి ఉంటాయని అలాంటి నైపుణ్యాన్ని తెలియజేస్తేనే వారికి నైపుణ్యం అంటే ఏందో తెలిసి ఉంటుందని అలాంటప్పుడు తమకున్న ప్రతిభా చాటే ఎందుకు బహిరంగంగా వచ్చి సంస్కృతిక కార్యక్రమాలు చేయాలని తెలిపారు ఇలాంటి అప్పుడు విద్యార్థులను అందర్నీ అభినందించారు.

## మెదక్ ప్రెస్ క్లబ్ అద్వర్యములో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 26 జనవరి**

భారతదేశం గణతంత్ర దేశముగా ఏర్పడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా మెదక్ ప్రెస్ క్లబ్ అద్వర్యములో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మెదక్ పొట్టిశ్రీరాములు చౌరస్తా లో జరిపారు. మెదక్ ప్రెస్క్లబ్ అధ్యక్షుడు దోంతి నరేష్ మట్లాడుతు ఎందరో మహనీయుల త్యాగఫలంగా సిద్దించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో ప్రపంచంలోనే పెద్దదైన, గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించి 26-01-1950 రోజున మనకు అందించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన ఆ మహానీయులను గుర్తుచేసుకొనుట మన భాద్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో క్లబ్ నాయకులు సంగమేశ్వర్, సురేందర్ రెడ్డి ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– జమ్మికుంట వాసవి క్లబ్.**





**హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక)**

వాసవి క్లబ్ జమ్మికుంట ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్ జాతీయ పతాకావిష్కరణ జెండా వందనం కార్యక్రమం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. మన భారత రాజ్యాంగ అమల్లోకి వచ్చిన సువర్ణ దినం సందర్భంగా జెండా ఆవిష్కరణ జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్య క్రమానికి అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్, ప్రధాన కార్యదర్శి రేణికుంట రాజు ,ఆర్థిక కార్యదర్శి అయితు శ్రీనివాస్, ఐపీసి గంప సురేందర్, జిల్లా వైస్ గవర్నర్ తంగళ్ళపల్లి రాజా భాస్కర్, గో సేవ కోఆర్డినేటర్ రావికంటి నీల కంఠం, సీఎంఆర్ ఇంచార్జ్ రావికంటి మధుబాబు, క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీలు సుద్దాల శ్రీనివాస్, గందె ప్రవీణ్ కుమార్, అయిత సుధాకర్, లెంకలపల్లి శరత్, జెడ్ సీ అయితు రమేష్, వాసవి క్లబ్ సభ్యులు,పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

- వేములవాడ రూరల్ పోలీస్ ల పని తీరు భేష్



వేములవాడ రూరల్, జనవరి,26, తెలంగాణ పత్రిక.

వేములవాడ రూరల్ పోలీస్ ల ఉత్తమ పనితీరు కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ మహేష్ బి గితే మరియు జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ గారు ప్రశంషా పత్రాలు అందించారు.వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం, కానిస్టేబుల్ లు రాజశేఖర్, తిరుపతి, వెంకటేష్ ల ఉత్తమ పని తీరుకు ప్రశంషా పత్రాలు అందుకున్నారు.

## యూసుఫ్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి జనవరి 26

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూసుఫ్ పూర్ గ్రామంలో 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ల సంగారెడ్డి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మన దేశంలో కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ ఈ గణతంత్ర దినోత్సవం ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగఫలం, వారి సుదీర్ఘ పోరాటం ద్వారా వచ్చిన స్వాతంత్ర్య ఫలాలను పరిపాలనలో అమలు చేయాల్సిన బాధ్యతలు విధులను తెలిపే రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు ఈరోజు దిశానిర్దేశం చేయడానికి రచించిన రాజ్యాంగం అత్యంత విలువైనది ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగం మూలం మనదేశం భిన్నత్వంలో ఏకత్వం కలది వివిద వర్గాల వారు వారి విశ్వాసాలకు అనుగుణంగా భగవద్గీత ఖురాన్ బైబిల్ ను గౌరవిస్తారు కాని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు గౌరవించేది దేశ రాజ్యాంగాన్ని దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి అందరూ కృషి చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పట్లోళ్ల సంగారెడ్డి మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో కిరాణా దుకాణం దగ్ధం.. బాధితుడికి అండగా పాఠశాల యాజమాన్యం




జగిత్యాల అర్బన్, జనవరి 26, (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా 2BHK అర్బన్ కాలనీలో శనివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో కమలాకర్ అనే వ్యక్తికి చెందిన కిరాణా దుకాణం పూర్తిగా కాలిపోయింది. అప్పులు చేసి నడుపుతున్న ఈ దుకాణంలో సుమారు రూ. 5 లక్షల విలువైన ఆస్తి నష్టం సంభవించింది. ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితుడిని ఆదుకునేందుకు భారతి అప్పర్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం ముందుకొచ్చి రూ. 3,110/- ఆర్థిక సాయం అందజేసింది. స్కూల్ యాజమాన్యం కి స్థానికులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సదాశివపేట, జనవరి 26, (తెలంగాణ పత్రిక)



77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్సిపల్ సత్యనారాయణ గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజ్ గౌడ్, గుండు రవి, లక్ష్మీ ప్రసన్నా శంకర్ గౌడ్, రాయపాడు రమేష్, వాజిద్, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్, మైనార్టీ నాయకులు చోటు బాయ్, షెజ్జీ,నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కడాలి అంజి, తుకారం, నాగేందర్,రఘు, పృథ్వీరాజ్, ప్రశాంత్ గౌడ్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డులో నీటి సమస్య లేకుండా చేసిన యువ నాయకుడు

- సొంత డబ్బులతో 5 బోర్లు 7 లక్షల 50 వేల రూపాయలతో నీటి సమస్యకు స్వస్తి.
- మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు.
- చిరును సన్మానించిన వార్డు ప్రజలు.



సదాశివపేట, జనవరి 26, (తెలంగాణ పత్రిక)

సదాశివపేటలోని వార్డు నెంబర్ 2.లో శివపురి కాలనీలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు తన సొంత డబ్బులతో 5 బోర్లు 7 లక్షల 50 వేల రూపాయలతో వేయించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు. సోమవారం నాడు 5 బోర్లను కాలనీవాసులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ వార్డు నెంబర్ 2 లో నీటి సమస్య నేటితో తొలగిపోయింది అన్నారు. వార్డు ప్రజలు మాట్లాడుతూ యువ నాయకుడు చిరు ద్వారా మా కాలానికి పెద్ద సమస్య అయినటువంటి నీటి సమస్య తొలగిపోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఎన్నో సంవత్సరాల కళ నేటితో మాకు తీరిపోయింది అన్నారు. కాలనీ వాసులందరూ చిరు కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింలు, రాజు, యాదగిరి, తయ్యార్, ఇమాజ్, అంజన్న, నర్సింగ్, రాములు, అశోక్, సాయిలు, కుమార్, జీవన్, రాజు, రాహుల్, ఇస్మాయిల్, శ్రీను, రమేష్, అనిల్ గౌడ్, ఇనయత్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మిలిగిరి పేటలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సదాశివపేట, జనవరి 26, (తెలంగాణ పత్రిక)

మిలిగిరి పేట గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ షాబుద్దీన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిలిగిరి పేట పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు పోలీస్ పద్మమ్మ, మల్లారెడ్డి, టేకురి జయమ్మ, సంగారెడ్డి రాములమ్మ, సాబీరా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, సుభాన్ రెడ్డి, లక్ష్మణ్ బ్రహ్మానందరెడ్డి, అశోక్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఊశయ్య, కిష్టప్ప, మైపాల్, లింగన్న, హైమద్, షమీన్ హాజరయ్యారు. ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం గ్రామ యువకుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మొత్తం ఆరు జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో ఫైనల్లో నరేందర్ జట్టు, రామాచారి జట్టు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా జరిగిన పోటీలో నరేందర్ జట్టు విజయం సాధించింది. విజేత జట్టులో రియాజ్, మోహన్



రాజు, మేరాజ్, ప్రణీత్, అభిలాష్ రెడ్డి పాల్గొన్నారు. విజేత జట్టుకు మల్లారెడ్డి, సుభాన్ రెడ్డి రూ.5,000 నగదు బహుమతి అందజేశారు. రన్నర్అప్ జట్టుకు మధుకర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి రూ.2,000 నగదు బహుమతి అందించారు.

## మందలపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో వాటర్ప్లాంట్ ప్రారంభం

- మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు
- పర్వతనేని
- విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ప్లాంట్ ఏర్పాటు
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల బలోపేతం
- గ్రామీణ విద్యాభివృద్ధికి ఆదర్శ కార్యక్రమం - పర్వతనేని

అశ్వారావుపేట ఆర్ సి, జనవరి 26, తెలంగాణ పత్రిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలోని జెడ్పీఎస్ (జిల్లా పరిషత్) పాఠశాలలో శుద్ధి చేసిన తాగునీరు అందించే వాటర్ప్లాంట్ను శనివారం ఘనంగా ప్రారంభించారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో, మండల సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ చేతుల మీదుగా ఈ వాటర్ప్లాంట్ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల నుంచి విశేష స్పందనను పొందింది. విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ఇది కీలకంగా నిలుస్తుందని, ముఖ్యంగా వేసవి కాలంలో శుద్ధి చేసిన తాగునీటి అవసరం ఎంతో ముఖ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా విద్యార్థుల భవిష్యత్తును మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం వల్ల ఆరోగ్య సమస్యలు తగ్గి, విద్యార్థులు చదువుపై మరింత దృష్టి సారించగలుగుతారని పేర్కొన్నారు. పాఠశాలలో వాటర్ప్లాంట్ ప్రారంభం గ్రామానికి గర్వకారణంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి పాఠశాలలోనూ అమలుకావాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమం గ్రామీణ విద్యాభివృద్ధికి ఒక మంచి దిశానిర్దేశంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ సర్పంచ్తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం. వేడుకల మధ్య మరిచిపోయిన ప్రజాస్వామ్యం, రాజా రవి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 26, (తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి గణతంత్ర దినోత్సవానీ ఉద్దేశించి జర్నలిస్ట్ రాజా రవి. ప్రతి జనవరి 26న భారతదేశం గణతంత్ర వేషం ధరిస్తుంది. రాజ్పథ్లో అద్భుతమైన పరేడ్, ఆకాశంలో యుద్ధవిమానాల గర్జన, వేదికలపై రాజ్యాంగంపై ఉత్సాహభరిత ప్రసంగాలు. ఆ రోజు దేశం మొత్తం గర్వంతో తలెత్తుతుంది. కానీ వేడుకలు ముగిసిన తర్వాత ఒక ప్రశ్న మాత్రం మిగిలిపోతుంది,ఈ గణతంత్రం సామాన్యుడి జీవితంలో ఎంతవరకు కనిపిస్తోంది ? న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ఇవి రాజ్యాంగం ఇచ్చిన హామీలు. ఏడు దశాబ్దాలు గడిచినా ఇవి ఇంకా వేదికలపై వినిపించే మాటలుగానే మిగిలిపోతున్నాయి, నేలమీద అమలులో మాత్రం వెనుకబడుతున్నాయి. నేటి ప్రజాస్వామ్యం ఎన్నికల గణాంకాలకే పరిమితమవుతోంది. ఓట్లు లెక్కపెట్టడంలో అపార శ్రద్ధ చూపుతున్నాం కానీ, ఎన్నికల మధ్యకాలంలో ప్రజల గొంతులను వినడానికి మాత్రం ఆసక్తి కనిపించడం లేదు. ప్రశ్నించడనీ, స్థానిక రాజకీయ పార్టీలు, దేశద్రోహంగ భావిస్తుంది, భిన్నాభిప్రాయం భయంగా మారుతోంది. నిశ్శబ్దంతో కాదు, వాదనలతోనే గణతంత్రం బతుకుతుంది. ఆర్థిక వృద్ధి గణాంకాలు ఆకట్టుకునేలా ఉన్నా, వాస్తవ జీవితం మాత్రం భిన్నంగా ఉంది. రైతు, కూలీ, పేదవాడు వీరి సమస్యలు గణతంత్ర దినోత్సవ ప్రసంగాల్లో గణాంకాలుగా మాత్రమే మిగులుతున్నాయి. వేడుకలు, వాస్తవాల మధ్య అంతరం ఏటేటా పెరుగుతోంది. బలహీనులను మరిచిపోయిన గణతంత్రం, తానూ బలహీనపడుతుంది. ప్రజాస్వామ్యానికి వెన్నెముకైన సంస్థలు నేడు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నాయి. స్వతంత్రత రాజీ పడితే, జవాబుదారీతనం ఎంపికగా మారితే రాజ్యాంగం జీవంతమైన పత్రం కాక, కేవలం అలంకార గ్రంథంగా మారిపోతుంది. గణతంత్ర దినోత్సవం 1950లో సాధించిన విజయాన్ని మాత్రమే గుర్తు చేసే రోజు కాదు, ఈ రోజు మనం రాజ్యాంగ విలువలను ఎంతవరకు



కాపాడుతున్నామో మనల్ని మనమే ప్రశ్నించు కునే రోజు. దేశభక్తి అనేది పెద్ద నినాదాలు కాదు, శబ్దభరిత ప్రదర్శనలు కాదు. అన్యా యాన్ని ప్రశ్నించే ధైర్యమే నిజమైన దేశభక్తి. రాజ్యాంగ విలువలను కాపాడటానికి అసౌకర్యాన్ని స్వీకరించడమే నిజమైన గణతంత్ర భావం. సంవత్సరానికి ఒక్కరోజు జెండాకు సెల్యూట్ చేస్తే సరిపోదు. పాలనలో న్యాయం, నాయకత్వంలో నిజాయితీ, జర్నలిజంలో ధైర్యం ఇవే గణతంత్రానికి ప్రాణం. గ్రామం నుంచి నగరం వరకు, కోర్టు నుంచి తరగతి గది వరకు, శీర్షికల నుంచి ఇళ్ల వరకు గణతంత్రం సమానంగా అనుభూతి అయ్యే వరకూ మన సంబరాలు అపూర్ణమే. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, రాజ్యాంగాన్ని కేవలం గౌరవించడమే కాదు దాని అమలును డిమాండ్ చేద్దాం.రాజా రవి..

## గర్విపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం..

- జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ కేతావత్ కళ్యాణ్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 26

తలకొండపల్లి మండలం గర్విపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామ సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం రచించడం జరిగిందని,స్వాతంత్ర్య సమరయోధులు చూపిన బాటలో మనమంతా ముందుకు సాగాలి.బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఇది, వారు చెప్పిన మాటలను గుర్తు చేసుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించేలా ముందడుగు వేద్దాం. దేశభక్తితో మన హృదయాలను నింపుకోవలసిన సమయం ఇది. ఘనమైన మన



దేశ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తూనే, ప్రపంచంలోని అన్ని దేశాలకన్నా మన భారతదేశమే మిన్న అనేలా గణతంత్ర ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు, కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరసింహ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు


**- పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ**

తెలంగాణ పత్రిక జనవరి 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం, జనవరి 26 : బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించారు అందులో భాగంగా ముందుగా ఆయన సత్తుపల్లి నియోజకవర్గంలో ని కల్లూరు మండలం పోచారం గ్రామంలో ఇటీవల మరణించిన మధిర సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, మధిర మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కట్టా గాంధీ దశ దినకర్మకు హాజరై ఘన నివాళులర్పించారు. అనంతరం వారి సతీమణి రాణి తో పాటుగా కుమారులు కట్టా పూర్ణ, సుధీర్, చందు లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్కడ నుండి ఖమ్మం కార్పొరేషన్ పదిహేనవ డివిజన్ అల్లీపురం లో ఇటీవల మరణించిన ఏపూరి రాధమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం చింతకాని



మండలం బస్వాపురం గ్రామం లో ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన మంచాల వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు అలానే అదే గ్రామంలో శతాయుష్కురాలైన సోమ శేషమ్మ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుమారులు మాజీ సర్పంచ్ సోమ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, కల్లూరు మాజీ జడ్పీటీసీలు లక్కినేని రఘు, కట్టా అజయ్ బాబు, కరివేద వెంకటేశ్వరరావు, కనకమేడల సత్య



నారాయణ, తాళ్లూరి జీవన్ కుమార్, రావూరి శ్రీనివాసరావు, బిక్కి కృష్ణప్రసాద్, కిలారి రాంబాబు, ఉదయ్, చిత్తారు నాగేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్ రావు,బొడ్డు వెంకట్రామారావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు, యన్నంశెట్టి అప్పారావు, గొడ్డేటి మాధవ రావు, మరికంటి రేణుబాబు, పొన్నిడి కొండలరావు, వాకదాని కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, దొడ్డా శోభన్ బాబు, రోశయ్య, ఆవుల కొరివి తో సహా మధిర, కల్లూరు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వేములవాడ రాజన్న ఆలయ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

**- 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికే పూర్తైన సైడ్ డ్రైనేజీ నిర్మాణం**

**- 10 కోట్లతో మూలవాగులో,గుడి చెరువులో మురికి నీరు నిల్వ ఉండకుండా పైప్ లైన్ తో ప్రత్యేక చర్యలు**

**- పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, జనవరి,26, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎన్నో దశాబ్దాలుగా ఉన్న ప్రధాన సమస్యకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. గత 50 ఏళ్లుగా భక్తులు ఎదురుచూస్తున్న ఆలయ రోడ్డు విస్తరణ పనులు ప్రస్తుతం ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ.47 కోట్ల నిధులు కేటాయించగా, పనులు



వేగంగా పూర్తి దిశగా సాగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా ఆలయానికి వెళ్లే మెయిన్ రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం ఇప్పటికే దాదాపు పూర్తయింది. డ్రైనేజీ వ్యవస్థ పూర్తికావడంతో వర్షాకాలంలో నీటి నిల్వలు, మురికి సమస్యలు తగ్గే అవకాశముందని అధికారులు తెలిపారు.ఈ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యత విషయంలో ఎలాంటి



రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.గుడి చెరువులోని మూలవాగులో మురికి నీరు కలవకుండా ఉండేందుకు రూ.10 కోట్లతో పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పైపు లైన్ పూర్తయితే ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు చెరువు పవిత్రత కూడా కాపాడబడనుంది.

# కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాల పై 28న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- బి. మల్లేష్, సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి.**

తెలంగాణ దినపత్రిక జనవరి 26: బోధన్ మండలం:

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,ఉపాధి హామీ పథకం పేరు మార్పిడి పని విధానాలలో మార్పులను నిరసిస్తూ,( ఎస్ఐఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను నిరసిస్తూ ఈనెల 28వ తేదీ నాడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ పిలుపునిచ్చారు.బోధన్ పట్టణంలో ని సోమవారం రోజు రైస్ మిల్ అసోసియేషన్ భవన్ లో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో బి. మల్లేష్ మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు మరెన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బడా కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చి 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని అదేవిధంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరును మార్చి దాని విధి విధానాలలో మార్పులను తీసుకువచ్చి గ్రామంలో ఉపాధి పొందుతున్న కార్మికులకు పనులు కల్పించ లేనటువంటి పరిస్థితులను తెస్తున్నదని, ఎన్నికల



ముందు ( ఎస్ ఐ ఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అమలు చేసి దేశ పౌరులకు దేశ పౌరులకు ఓటు హక్కు లేకుండా చేసి బిజెపి అధికారంలోకి రావటానికి కుట్రలు చేస్తున్నదని పై విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని దానిలో అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని బి మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు జి సీతారాం, టి యు సి ఐ డివిజన్ నాయకులు ఎండి ఇర్షద్, బాబుమియా, నారాయణ, డి నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# 77వ గణతంత్ర దినోత్సవం ఉత్తమ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ప్రవీణ్

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 26 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం నగరం: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం వివిధ రంగాల్లో నిష్ణాతులైన వ్యక్తులను అవార్డులతో సత్కరించడం జరిగింది అందులో భాగంగా రహదారులు, భవనముల శాఖ, ఖమ్మం అర్బన్ సెక్షన్ లో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎన్. ప్రవీణ్ కు ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా "ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఎన్. ప్రవీణ్ చిన్న వయసులోనే క్రమ శిక్షణ పనిపట్ల శ్రద్ధ అంకితభావం కలిగి ద్విగుణీకృత ఉత్సాహంతో పనులు సకాలంలో పూర్తి చేసి సమయపాలన పాటిస్తూ అధికారుల పట్ల విధేయత చూపుతూ అందరితో కలివిడిగా ఉంటారని ఈ ప్రశంస కు ప్రవీణ్ అర్హుడు అని పలువురు ఉద్యోగులు అభిప్రాయ పడ్డారు అదే వేదికపై ఉన్న ఖమ్మం జిల్లా (ఆర్ అండ్ బి) పర్యవేక్షక ఇంజనీర్ యాకోబు, ఎన్. ప్రవీణ్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఇ యాకోబు మాట్లాడుతూ కష్టాన్ని ఇష్టంగా చేసుకొని అంకితభావం కలిగి పని పట్ల శ్రద్ధ, లక్ష్యం తో పనిచేస్తే ప్రతి ఒక్కరూ అవార్డులు, సత్కారాలు దక్కించుకొని ఇతరులకు ఆదర్శవంతంగా ఉండాలని సూచించారు ఎన్. ప్రవీణ్ తో పాటు ఉత్తమ ఉద్యోగులు గా ప్రశంసా పత్రం అందుకున్న (ఆర్ అండ్ బి) శాఖ ఇంజనీర్లు ఎం ఏ.బషీర్, డిప్యూటీ



సూపరింటెండింగ్ ఇంజనీర్, బి.భగవాన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లను ఎస్ ఈ అభినందించారు మన శాఖలోనే ముగ్గురు ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు రావడం చాలా గర్వకారణ మని కొనియాడారు

# బోధన్ ఆఫీసర్స్ క్లబ్ లో..77.వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా జరుపుకున్నారు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం.జనవరి.26.

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని 77వ.గణతంత్ర దినోత్సవం సందర్భంగా బోధన్. సబ్ కలెక్టర్ వికాస్ మా ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది ఆయనతోపాటు ఆఫీసర్ క్లబ్ ప్రెసిడెంట్ మరియు సెక్రటరీ లక్ష్మారెడ్డి జాయింట్ సెక్రెటరీ రుద్ర సత్యనారాయణ ట్రెజరీ గోపాల్ రెడ్డి బీర్కూరు బుజ్జి మరియు ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ ఏ.ఎం.సి మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ వసంత్ మరియు రవీందర్ గౌడ్ ఆఫీసర్ క్లబ్ ఉద్యోగస్తులు తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు



# 16 వార్డులో సొంత నిధులతో వాటర్ బోరు

**- మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్.**



సదాశివపేట, జనవరి 26, (తెలంగాణ పత్రిక )

16 వార్డు ప్రజల కోరిక మేరకు సొంత నిధులతో వాటర్ బోరు ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతానని ఎల్లవేళలా వార్డు ప్రజలకు అండగా ఉండి తన వంతు నిస్వార్ధ సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు కొత్త గొల్ల సత్తయ్య యాదవ్. సున్నం కిరణ్. మల్లేశం. ఎల్లయ్య. విట్టల్. వెంకటేశం. కృష్ణ .కిష్టయ్య, అనంతయ్య. తదితరులు పాల్గొన్నారు.

## హున్సా గ్రామ సర్పంచ్ నీ సన్మానించిన ఉపాధ్యాయులు



తెలంగాణ పత్రిక జనవరి 26: సాలూరు మండలం:

సాలూరు మండలం హున్సా గ్రామపంచాయతీ కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సందర్భంగా సోమవారం రోజూన కొల్లూర్ ఉపాధ్యాయురాలు రెక్స్ పర్ద్ పాఠశాల దేశిపేట్ లావణ్య మరియు విద్యార్థినీలు నూతనంగా ఎన్నికైన హున్సా గ్రామపంచాయతీ సర్పంచ్ మార్కలు శివకుమారును, ఉప సర్పంచ్ తుడిమే నాగేష్, లను పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థినీలు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

తెలంగాణ పత్రిక జనవరి 26: వర్ని మండలం:

వర్ని మండలం వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 77గణతంత్ర దినోత్సవం పుష్కరించుకొని సందర్భంగా విద్యార్థులు విద్యార్థినిలు సంస్కృత కార్యక్రమాలు.నిర్వహించారు.ఈ సంస్కృత ప్రదర్శనలో పలువురి ఆకట్టు కున్నారు నిర్వహించారు. అదేవిధంగా మార్చి ఫస్ట్ లో నిర్వహణలో విద్యార్థిలు చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



చర్ల జనవరి 26 తెలంగాణ పత్రిక

చర్ల సిపిఎం పార్టీ కార్యాలయం లో ఘనంగా 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది ముందుగా జండా ఆవిష్కరణను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు గారు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కారం నరేష్ బందెల చంటి పొడుపు కంటి సమ్మక్క దొడ్డి హరి నాగవర్మ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సామ్రాజ్యం దొడ్డి తాతారావు వార్డు నెంబర్‌కన్నారావు మల్లారపు నరసింహారావు తదితరులు పాలుగున్నారు.

## జిల్లాలో ఉద్యోగులకు ఉత్తమ సేవ ప్రశంస పత్రాలు అందచేత

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 26 తెలంగాణ పత్రిక:



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉద్యోగరీత్యా ఉత్తమ సేవలందించిన పలువురి ఉద్యోగులకు ఉత్తమ సేవా ప్రశంస పత్రాలు అందుకున్నవారు జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి రమేష్, నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బసవ ప్రసాద్ గౌడ్, తో పాటు పలువురు జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు తో పాటు జిల్లాలో ఉత్తమ సేవల అందుకున్న ఉద్యోగులకు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టిసంకీర్త్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు, జాయింట్ కలెక్టర్లు పడాల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్,అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, ఆర్డీవో బాలకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 26

77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోధుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు. మన వంతు భాద్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని,పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు,ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,జిల్లా కార్యాలయ అధికారులు, సిబ్బంది,ఆర్ఐలు,సీఐలు,ఎస్సైలు,జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బోధన్ ప్రభుత్వ కార్యాలయాల్లో.77.వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



తెలంగాణ పత్రిక బోధన్ మండలం.జనవరి.26..

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని బోధన్ ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఎగరవేసే ముందు మాత్మ గాంధీ అంబేద్కర్ మహనీయుల చిత్రపటానికి బొట్టు పెట్టి కొబ్బరికాయను కొట్టి జెండా ఎగరవేసి అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి బోలో భారత్ మాతాకీ మహాత్మా గాంధీ కి అంటూ నినాదాలు చెప్పారు. ఇట్టి 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా బోధన్ ఎమ్మార్వో విటల్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు ఇట్టి 77.వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో కొంతమంది మున్సిపల్ సిబ్బందికి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా చేతుల మీదుగా ప్రశంస పత్రం ఇవ్వడం అలాగే బోధన్ ఎమ్మార్వో గారి చేతుల మీద మరికొన్ని ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ మరియు ఎమ్మార్వో విటల్ ఆర్టీవో కార్యాలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నర్సంపేట నుండి మేడారం జాతర ప్రత్యేక బస్సుల ప్రారంభోత్సవం

నర్సంపేట జనవరి 26 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో బస్టాండ్ క్యాంపు నుండి మేడారం జాతర ప్రత్యేక బస్సును స్థానిక నర్సంపేట పోలీస్ సర్కిల్ ఇనిస్పెక్టర్ శ్రీనివాస్ తో కలిసి పూజ రిబ్బన్ కటింగ్ చేసి బస్సును ప్రారంభించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి . అనంతరం ముఖ్య అతిధి గా వచ్చిన సిఐ కి శాలువా పుష్పగుచ్ఛం తో డిపో కి స్వాగతం పలికారు. మేడారం ప్రత్యేక బూత్ ల వద్ద డ్యూటీ చేసే ఉద్యోగులకు టీ షర్ట్స్, టోపీలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు ఆర్టీసీప్రత్యేక బస్సులో మేడారం ప్రయాణం చేయడం ద్వారా అమ్మవార్ల గద్దెల సమీపం వరకు చేరుకోగలరని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ , సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- రాజ్యాంగ విలువలతో సమగ్ర అభివృద్ధి లక్ష్యం“
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జిల్లా ప్రతినిధి జనవరి 26

తెలంగాణ పత్రిక:రాజ్యాంగ విలువలతో సమగ్ర అభివృద్ధే లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.సోమవారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా పోలీసులు, సాయుధ దళాలు, ఎన్ సీ సీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26న భారతదేశం స్వతంత్ర, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన సందర్భంగా ఈ రోజును పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.మన రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగ సభ సభ్యుల కృషి అభినందనీయమని, ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కల్పించే గొప్ప రాజ్యాంగం మన దని కలెక్టర్ అన్నారు. స్వాతంత్ర్య సాధనలో ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, జిల్లా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల జీవితాల్లో కీలక మార్పుకు దారితీసిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు కోటి 85 లక్షల 97 వేల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయగా, రూ.97 కోట్ల 43 లక్షలు మహిళలకు ఆదా అయిందన్నారు.

**వైద్య ఆరోగ్య సేవలు**

పేదలకు భరోసారాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య బీమా పరిమితిని ప్రభుత్వం 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో 39,605 మంది ఈ పథకం ద్వారా వైద్య సేవలు పొందగా, రూ.88 కోట్ల 13 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

## కాపుగల్లు పశువైద్యాధికారి డాక్టర్ సిరిపురపు సురేంద్రకు జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారం

కోదాడ: జనవరి 26 ( తెలంగాణ పత్రిక )



కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలోని ప్రాథమిక పశు వైద్యశాలలో పశువైద్య శస్త్రచికిత్సకులుగా పనిచేస్తున్న డాక్టర్ సిరిపురపు సురేంద్ర గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రమును అందుకున్నారు.డాక్టర్ సురేంద్ర గత 9 సంవత్సరాలుగా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖలో విశేష సేవలందిస్తున్నారు. తన వృత్తి జీవితంలో నారాయణపేట జిల్లాలో మూడు ఏళు ,, సూర్యాపేట జిల్లాలో ఆరు ఏళ్లుగా విధులు నిర్వర్తించారు.ప్రస్తుతం కాపుగల్లులో గడిచిన 4 ఏళ్లుగా సేవలందిస్తూనే, అనంతగిరి మండల పశువైద్యాధికారిగా అదనపు బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.కేవలం కార్యాలయానికే పరిమితం కాకుండా, అత్యవసర సమయాల్లో కోదాడ మరియు అనంతగిరి మండలాల్లోని మారుమూల గ్రామాలకు సైతం వెళ్లి పశువులకు ప్రాణదానం చేస్తున్నారు. పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణ. మండల వ్యాప్తంగా అన్ని రకాల టీకాల కార్యక్రమాలు, నట్టల నివారణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పశుపోషకులకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారు. తన సేవలను గుర్తించి అవార్డు అందించడం పట్ల డాక్టర్ సురేంద్ర హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో పశుపోషకుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- మున్సిపల్ ఎన్నికల పై సన్నాహక సమావేశం

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇండ్లను త్వరితగతిన లబ్ధిదారులకు కేటాయించే దిశగా అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మంత్రి తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి వెల్లడించారు. అభివృద్ధితో పాటు మున్సిపాలిటీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ ఎన్నికల కసరత్తుపై కార్యకర్తలతో, నాయకులతో కలిసి తొర్రూరు పట్టణంలోని బీఆర్ కన్వెన్షన్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎన్నికల వ్యూహాలు, బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు, కార్యకర్తల సమన్వయం, ప్రజలలో ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. ఐక్యతతో పనిచేస్తే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, స్థానిక శాసనసభ్యులు యశస్వినీ రెడ్డి, వరంగల్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య, జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, తదితరులు..స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్ .ఎస్ హైస్కూల్లో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణి

వేములవాడ, జనవరి,26, తెలంగాణ పత్రిక.



వేములవాడ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎస్ ఎస్ సి బోర్డ్ ఎగ్జాంలో మంచి మార్కులు సాధించాలని రాజన్న సిరిసిల్ల జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమానికి సహకరించిన జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయ బృందానికి ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న సంకల్పంతో సమాజ అభివృద్ధికి, తమ వంతు పాత్రగా సమాజసేవే లక్ష్యంగా హరి హర చారిటబుల్ ట్రస్ట్ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ టీచర్స్, హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బండ వేణు, సింహాచలం హరీష్, రమేష్, ఓదెల నరేష్, చేకూర్తి నవీన్, శ్రీను, అనిల్, పాల్గొన్నారు.

## తేగడ గ్రామపంచాయతీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

చర్ల జనవరి 26 తెలంగాణ పత్రిక



తేగడ గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు గ్రామస్తులు పెద్దలు జాతీయ పతాకానికి సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. వారు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. గ్రామ సభలో పలు అంశాల మీద ప్రజలకు వివరించడం జరిగినది గ్రామంలోపలు అంశాల పై చర్చించడమైనది. సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామస్తులు మాట్లాడుతూ దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని వక్తలు సూచించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.